


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 331, పేజీలు - 08

ఆదివారం, మార్చి 17, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# ఎలక్షన్ టైం 2024

- సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల
- 7 దశల్లో లోక్ సభ ఎన్నికలు
- ఏపీలో మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలు




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** గత కొన్ని రోజులుగా దేశంలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌కు సంబంధించి నెలకొన్న ఉత్కంఠ వీడింది. రాజకీయ పార్టీలు, దేశ ప్రజలు ఎదురుచూస్తున్న సార్వత్రిక ఎన్నికల తేదీలు వెలువడ్డాయి. లోక్‌సభతోపాటు దేశంలోని రాష్ట్రాల అసెంబ్లీలకు కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం విడతల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత 17 వ లోక్‌సభ పదవీకాలం ఈ ఏడాది జూన్ 16 వ తేదీన ముగియనుంది. ఆలోపు ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సీఈసీ రాజీవ్ కుమార్ ఎన్నికల కమిషనర్లతో కలిసి ఈ షెడ్యూల్ ను విడుదల చేశారు. ఇందులో లోక్ సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్స్ ను కూడా విడుదల చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. బీహార్, గుజరాత్, రాజస్తాన్, కర్నాటక, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో 26 స్థానాల్లో ఉప ఎన్నికలకూ షెడ్యూల్ ప్రకటించారు.

### ఏపీలో మే 13న ఎన్నికలు, జూన్ 4న ఫలితాలు

ఏపీ, ఒడిషా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికల షెడ్యూల్ ను సీఈసీ ప్రకటించారు. ఈ నాలుగు రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీలకూ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఏపీలో ఏప్రిల్ 18న నోటిఫికేషన్, మే 13న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. జూన్ 4న కౌంటింగ్ ఉంటుందన్నారు. అరుణాచల్ నోటిఫికేషన్

6లో ▶

# పాక్‌కు తిక్కకుదిరింది

- బుద్ధి మారని పాకిస్థాన్
- అయోధ్య, సీఏఏపై ఐక్యరాజ్యసమితిలో వ్యాఖ్యలు
- భారత్ స్ట్రాంగ్ కౌంటర్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అయోధ్య రామ మందిరం, పౌరసత్వ సవరణ చట్టం-సీఏఏ ప్రస్తుతం గత కొన్ని రోజులుగా భారతదేశంలో వార్తల్లో నిలుస్తున్నాయి. కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచ దేశాల్లో కూడా వీటి గురించి చర్చ జరుగుతోంది. అయితే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వేదికగా భారత అంతర్గత వ్యవహారాల గురించి ప్రస్తావించి పాకిస్థాన్ మరోసారి పరువు పోగొట్టుకుంది. అయోధ్య రామ మందిరం, పౌరసత్వ సవరణ చట్టం గురించి పాక్ ఐరాసలో ప్రస్తావించడంతో భారత్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పాకిస్థాన్ తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెప్పిందే చెప్పే చెత్త రికార్డు పాకిస్థాన్ సొంతం అని తీవ్రంగా మండిపడింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో జరిగిన ప్లీనరీ సమావేశంలో పాకిస్థాన్ అంబాసిడర్ మునీర్ అక్రమ్ అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠ, ఇటీవల భారత్ అమల్లోకి తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం గురించి ప్రస్తావన తీసుకువచ్చారు. మునీర్ అక్రమ్ చేసిన వ్యాఖ్యలపై

6లో ▶

# కస్టడీకి కవిత

- ఎమ్మెల్సీ కవితకు 7 రోజుల రిమాండ్
- ఈడీ హెడ్ క్వార్టర్స్‌లోనే కవిత విచారణ
- కస్టడీలో కవితకు స్పెషల్ సదుపాయాలు
- కవిత రిక్వెస్టుకు కోర్ట్ ఒకే



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రెండున్నరేళ్లుగా కొనసాగుతూ వస్తున్న ఈ కేసు దర్యాప్తులో ఈడీ అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేసి రాత్రికి రాత్రే ఢిల్లీకి తరలించిన విషయం తెలిసిందే. కాగా నిన్న వైద్య పరీక్షల తర్వాత కవితను ఢిల్లీలోని

6లో ▶

# వైసీపీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా విడుదల

- ఇడుపులపాయలో వైఎస్సార్సీపీ అభ్యర్థుల ప్రకటన
- 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులు వీరే
- ఎన్నికల షెడ్యూల్ ప్రకటన రోజునే జాబితా విడుదల



**కడప (ప్రశ్న న్యూస్)** ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు మేం సిద్ధం అంటూ సీఎం వైఎస్ జగన్ ఎప్పుడో ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. వై నాట్ 175 అని నినదించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సమన్వకర్తలను ప్రకటించి జోరు మీదుంది. సరిగ్గా ఏపీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన రోజునే 175 అసెంబ్లీ స్థానాలు 25 లోక్ సభ సీట్లకు వైఎస్సార్సీపీ అభ్యర్థులను ప్రకటించింది. ఇంతకు ముందు విడతల వారీగా ప్రకటించిన సమన్వయకర్తల జాబితాలో స్వల్ప మార్పులతో తుది జాబితాను ప్రకటించారు. 2019 తరహాలోనే ఈసారి కూడా ధర్మన ప్రసాదరావు, ఎంపీ నందిగామ సురేశ్ ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఎంపీ అభ్యర్థుల జాబితాను సురేశ్, ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ధర్మాన ప్రకటించారు.

5లో ▶

# బీఎస్పీకి బై బై

- తెర వెనుక వ్యవహారాన్ని బయటపెట్టిన ఆర్ఎస్పీ
- క్షమించమంటూ భావోద్వేగ పోస్ట్.. బీఆర్ఎస్ లో చేరిక.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో సంచలన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బాంబు పేల్చారు. బీఎస్పీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా ఓ భావోద్వేగ పోస్టు రాసుకొచ్చారు. వేరే మార్గం లేదని ఈ నిర్ణయం తీసుకుంటున్నందుకు తనను క్షమించాలంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోస్టులో పేర్కొన్నారు. అయితే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ కలిసి పోటీ చేస్తాయని ఆర్ఎస్పీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటీవలే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కలిసి పొత్తు విషయమై మాట్లాడి అదే సమయంలో బీఎస్పీ అధినేత్రి మాయావతి నుంచి అనుమతి తీసుకుని ప్రకటన కూడా చేశారు. మళ్లీ అంతలోనే బీఎస్పీకి రాజీనామా చేయటంపై సర్వత్రా చర్చకు దారి తీస్తోంది.

### తెర వెనుక వ్యవహారాన్ని బయటపెట్టిన ఆర్ఎస్పీ

తాను బీఎస్పీ పార్టీకి రాజీనామ చేయటానికి తెరవెనుక జరిగిన అసలు విషయాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. రాజీనామా తర్వాత కేసీఆర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్ఎస్పీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తుపెట్టుకోవడం నచ్చని మోదీ, అమిత్ షా ద్వయం బీఎస్పీ పార్టీ మీద ఒత్తిడి తీసుకువచ్చారని ఆర్ఎస్పీ ఆరోపించారు. బీఆర్ఎస్‌తో పెట్టుకున్న పొత్తును వెంటనే ఉపహరించుకుంటున్నట్టు ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలని తనకు పైనుంచి ఆదేశాలు వచ్చాయని వెల్లడించారు. ఒక్కసారి మాట ఇచ్చి పొత్తును అధికారికంగా ప్రకటించిన తర్వాత అలా చేయడం తనకు ఇష్టం లేనందువల్లే బీఎస్పీకి రాజీనామా చేయాల్సి వచ్చిందని ఆర్ఎస్పీ ప్రకటించారు. రాష్ట్రంలోని బహుజన

6లో ▶

# జగన్ ఎందుకు పోరాడలేదు

- బీజేపీతో చంద్రబాబు పొత్తు ఎందుకు?



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై సీఎం జగన్ ఎందుకు ఉద్యమం చేయలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై తీర్మానం చేసి జగన్ చేతులు దులిపేసుకున్నారని, గంగవరం పోర్టును అదానీకి అప్పగించారని విమర్శించారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు పేరుతో విశాఖలో ఏపీ కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో షర్మిల మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కుట్రలు పన్నుతున్నారని, క్రమంగా స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల్లోకి తీసుకెళ్లారని ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌లో పనిచేసే 30 వేల మంది కార్మికులు ఏం కావాలి? అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి అధికార, ప్రతిపక్ష నేతలు మాట్లాడరా? అని ప్రశ్నించారు.'మన రాష్ట్రాన్ని పరిపాలించేది బీజేపీనే. హోదా., పోలవరం, రాజధాని గురించి ఎవరు అడగరు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతున్నా ఏమీ పట్టించుకోరు. రాష్ట్రంలో ఒక్క సీటు కూడా లేని బీజేపీతో పొత్తు ఎందుకు? బీజేపీతో చంద్రబాబు ఎందుకు పొత్తు పెట్టుకుంటున్నారు? పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ఏపీకి ఏదైనా ఇచ్చిందా? సిద్ధం సభలకు జగన్ రూ.600 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ప్రజలను మరోసారి మోసం

6లో ▶

# ఎన్నికల షెడ్యూల్ వచ్చింది జగన్‌కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ ఎన్నికల్లో సీఎం జగన్ కు దిమ్మతిరిగే ఫలితం వస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఉన్మాదుల నుంచి స్వాతంత్ర్యం వచ్చినంత ఆనందంగా ఏపీ ప్రజలు పండుగ చేసుకుంటున్నారని చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. షెడ్యూల్ విడుదల అయిందని తెలయగానే, రాష్ట్ర ప్రజలు ఆనందంగా రోడ్లపైకి వస్తున్నారని చెప్పారు. 5 ఏళ్లుగా 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ఎదురు చూసింది ఈ రోజు కోసమే అంటూ ఎన్నికల షెడ్యూల్ పై చంద్రబాబు తనదైన శైలిలో స్పందించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చింది, జగన్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని ఇక మిగిలింది పోలింగే అన్నారు. ఒక్క చాన్స్ ప్రభుత్వానికి ఇక నో చాన్స్ అని ప్రజలు స్వేచ్ఛగా,

6లో ▶

# 10 ఏళ్లు పూర్తవుతున్నా ఏపీకి రాజధాని లేదు, పోలవరం పూర్తికాలేదు

- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- విశాఖలో కాంగ్రెస్ న్యాయసాధన సభ
- ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సీఎం రేవంత్
- టీడీపీ, వైసీపీ, బీజేపీలపై విమర్శలు



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** పదేళ్లు పూర్తి కావస్తున్నా ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేదు అని, పోలవరం పూర్తవలేదు అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖలో కాంగ్రెస్ పార్టీ శనివారం నిర్వహించిన 'న్యాయ సాధన సభ'కు రేవంత్ రెడ్డి హాజరయ్యారు. విశాఖలో సభను చూస్తుంటే హైదరాబాద్ లో తమ పార్టీ సభలా ఉందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్

6లో ▶

# తెలంగాణ ప్రజల కలలను బీఆర్ఎస్, కాంగ్రెస్ ధ్వంసం చేశాయి

- రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేసిందన్న ప్రధాని మోదీ



**నాగర్ కర్నూల్ (ప్రశ్న న్యూస్)** గత పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ధ్వంసం చేశాయని ప్రధాని మోదీ అన్నారు. నాగర్ కర్నూల్ లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో శనివారం ఆయన మాట్లాడారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయింది. ఇన్నేళ్లు బీఆర్ఎస్ అవినీతికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తమ వంతు వచ్చినట్లుగా భావిస్తోంది. మల్కాజిగిరిలో ప్రజల అద్భుత స్పందన చూశాను. కాంగ్రెస్, బీజేపీ రెండూ అభివృద్ధికి అడ్డంకిగా మారాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడింది. 7 దశాబ్దాల పాటు దేశాన్ని దోచుకోవడం మినహా కాంగ్రెస్ పార్టీ ఏం చేయలేదు. గరీబీ హఠావో నినాదం వారు ఇచ్చినా పేదల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదు. తెలంగాణను గేట్ వే ఆఫ్ సౌత్ అంటారు. గత పదేళ్లలో రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోంది. 140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబం. 87 లక్షల మంది ఆయుష్మాన్ భారత్ కింద లబ్ధి పొందారు. ఈసారి ఎన్డీయేకు 400 సీట్లు రాబోతున్నాయి. తెలంగాణలోనూ వేగవంతమైన అభివృద్ధిని తీసుకురావాలి. కేంద్ర పథకాలతో అట్టడుగు వర్గాల వారికి ఎంతో మేలు జరిగింది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో

6లో ▶

# కవిత అరెస్టుపై కేసీఆర్ మౌనం ఎందుకు?

## - ఎన్నికల స్టంట్ అంటూ సీఎం రేవంత్ విమర్శలు - 100 రోజుల పాలన సంతృప్తి ఇచ్చిందని వెల్లడి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఇది ఎన్నికల స్టంట్ అంటూ ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన కుమార్తె కవిత అరెస్టుపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రజాపాలనకు వంద రోజులు పూర్తి కానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. 'కవిత అరెస్టును కేసీఆర్ ఎందుకు ఖండించలేదు.? కేసీఆర్, ప్రధాని మోదీ మౌనం వెనుక వ్యూహం ఏంటి.? గతంలో ఈడీ వచ్చాక మోదీ వచ్చేవారు. అయితే, శుక్రవారం మోదీ, ఈడీ కలిసే వచ్చారు. కేసీఆర్ కుటుంబం, బీజేపీ మధ్యం కుంభకోణాన్ని ధారావాహికలా నడిపించారు. కవిత అరెస్ట్ బీఆర్ఎస్, బీజేపీ ఆడుతున్న డ్రామా. ఎన్నికల షెడ్యూల్ కు ఒక రోజు ముందే జరిగిన ఈ పరిణామాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ ను దెబ్బ తీసేందుకు బీఆర్ఎస్, బీజేపీలు కలిసి చిల్లర రాజకీయాలు చేస్తున్నాయి. ఈ అరెస్ట్ ఎన్నికల స్టంట్. తెలంగాణకు ప్రధాని మోదీ చేసింది ఏమీ లేదు. ఆయనకు ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదు.' అని రేవంత్ పేర్కొన్నారు.

### - వంద రోజుల పాలనపై..

కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల పాలన సంతృప్తి ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని చెప్పారు. 'ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించేలా ప్రజావాణిని అమలు చేస్తున్నాం. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే 2 హామీలు అమలు చేశాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు పథకాలనూ ప్రారంభించాం. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లు మంజూరు చేస్తున్నాం. 3 నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో అవినీతికి అడ్డాగా మారిన టీఎస్పీఎస్సీని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రక్షాళన చేపట్టాం. ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా పని చేస్తున్నాం. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి ఆదాయాన్ని స్థిరీకరించాం. గతంలో సీఎం దర్శనమే భాగ్యం అన్నట్లుగా ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు.' అని రేవంత్ పేర్కొన్నారు.

### - చేయాల్సింది చాలా ఉంది

వంద రోజుల్లో చాలా చేశామని ఇంకా చేయాల్సింది చాలా ఉందని సీఎం రేవంత్ అన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం వందేళ్లకు సరిపడా విధ్వంసం చేసిందని విమర్శించారు. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. 'ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చి సచివాలయంలోకి సాధారణ ప్రజలు



వచ్చేందుకు స్వేచ్ఛ ఇచ్చాం. భేషజాలకు పోకుండా ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర హక్కుగా రావాల్సిన వాటిని రాబట్టగలిగాం. హంగులు లేకుండా పాలన సాగుతోంది. వైబ్రెంట్ తెలంగాణ 2050తో ముందుకు వెళ్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని బీఆర్ఎస్, బీజేపీ నేతలు అంటున్నారు. మమ్మల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తే బీఆర్ఎస్ లో ఎవ్వరూ మిగలరు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం.' అని రేవంత్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు బీజేపీ, కాంగ్రెస్ కుట్ర.

- ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తున్నాం వెంటనే విడుదల చేయాలి
- ఈడి నిరంకుశ వైఖరి నశించాలి
- కాంగ్రెస్ బిజెపి కక్షపూరిత రాజకీయం నశించాలి
- ఈడీ అక్రమంగా అరెస్టు చేయడం చాలా దురదృష్టకరం
- బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** ఎమ్మెల్సీ కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు, అనంతరం రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ దగ్గర అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా నడుచుకుంటూఈడి డౌన్ డౌన్ అంటూ, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అరెస్టు అప్రజాస్వామికం, అక్రమం, అనైతికం అని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అక్రమ అరెస్టుపై పిటిషన్ వేస్తాం. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా కావాలనే శు క్రవారం రోజు అరెస్ట్ చేశారు.ఈ అరెస్టును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. న్యాయపరంగా పోరాడతాం అని పేర్కొన్నారు. మాకు పోరాటాలు కొత్తకాదు. మా పార్టీ పుట్టిందే ఉద్యమంలో' అని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవిత నిఈడి అరెస్టు చేయడం దురదృష్టమైన సంఘటన దీన్ని పూర్తిగా ఖండిస్తున్నాం. ఈనెల 19న సుప్రీంకోర్టులో కవిత వేసిన పిటీషన్ పెండింగ్లో ఉండగా శుక్రవారం నాడు కవిత ఇంట్లో చొరబడి సోదాలు చేసి తదనంతరం అరెస్టు చేసి ఇబ్బందికర పరిస్థితులను నెలకొల్పారు.



ఒక మహిళ అని కూడా చూడకుండా శుక్రవారం నాడు అరెస్టు చేయడం చాలా అనుమానిషం ఎందుకంటే శని ఆదివారాలు కోర్టుకు సెలవులు ఉంటాయి కాబట్టి అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఎంపీ ఎలక్షన్లో వస్తున్నాయని కుట్ర పూర్వక రాజకీయం చేయడం జరిగింది. ఈరోజు ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తుందని కావాలనే కేసీఆర్ ని ఎలక్షన్లో ఇబ్బంది పెట్టాలని కవిత ని అక్రమంగా అరెస్టు చేశారు. బిఆర్ఎస్ వర్గంలో కెసిఆర్ నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టాలని కుట్ర కనబడుతుంది. ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని అరెస్టులు చేసిన ఎంతమంది ఈడీలు మోడీలు వచ్చిన అక్రమ అరెస్టులు చేసిన భయభ్రాంతులకు గురిచేసిన భయపడేది ఏమి లేదు అని అన్నారు. ఎంపీ ఎలక్షన్ లు ప్రజాస్వామ్యంగా జరగాలి. కవిత ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్, హవేళిఘన పూర్, మండలం, రామాయంపేట పట్టణం పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్ వసంత్ రాజ్, నర్వ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు రాగి అశోక్ లింగారెడ్డి, బొందుల కృష్ణ, కిష్టయ్య, చంద్రం, శ్రీహరి, బాలరాజు కిషన్, మెహన్, సాయిలు, లింగం, సతీష్ రావు, రామచంద్ర రెడ్డి, సాయ గౌడ్, యామి రెడ్డి, రమేష్ ఫుల్ సింగ్, కిరణ్ జుబేర్, చాంద్ పాషా, పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాపరంగా ఉపాధ్యాయ, సమస్యలు పరిష్కరించాలి

## రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ డిమాండ్.

మంథని (ప్రశ్న న్యూస్)పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ ,ఉద్యోగులకు బకాయిలుగా ఉన్న నాలుగు డిఏ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని , ఉపాధ్యాయుల కుటుంబ ఆర్థిక అవసరాల కోసం ప్రభుత్వానికి పంపిన జిపిఎఫ్, ప్రభుత్వ జీవిత బీమా, సరెండర్ లీవ్ బిల్లులు మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు నెలల తరబడి ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లులను,డి ఏ లను వెంటనే విడుదల చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని



ప్రభుత్వం టీచర్లకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. 317 జీవో బాధిత టీచర్లకు స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, కమిటీలు ఆత్మీయ సమ్మేళనాల పేరుతో జాప్యం చేస్తే ఉద్యమించాల్సి వస్తుందన్నారు. గత సంవత్సరం మధ్యలోనే



ఆగిపోయిన టీచర్ల బదిలీలు,ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని, టెట్ లేకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున పోస్టులు కేటాయించి భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కవిత అరెస్ట్ ఓ నాటకం

## మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫీజొద్దీన్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )కవిత అరెస్ట్ ఓ నాటకమని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫీజొద్దీన్ విమర్శించారు. కవిత విషయంలో తండ్రిగా కేసీఆర్ ఇంకా రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. కనీసం పార్టీ సభ్యురాలిగా కూడా కవితను చూడడం లేదన్నారు. ప్రధాని మోదీ సైతం దీనిపై స్పందించడం లేదన్నారు. కేసీఆర్, మోదీ మౌనం వెనక మతలబ్ ఏంటి? అని హాఫీజ్ ప్రశ్నించారు. ఇద్దరూ కలిసి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. మోదీ, కేసీఆర్ డ్రామాలు ఆపాలన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న ఉప రాష్ట్రపతి,

## స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై. మంత్రి శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ డాక్టర్ సుదేష్ ధన్కర్ శంషాబాద్ విమానాశ్రయములో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ ,తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా స్వాగతం పలికారు.



# నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంపీపీ



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలం కన్నాల గ్రామంలో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పౌర పఠన మందిరం.గ్రంథాలయం జిల్లా గ్రంథాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు కొండ శంకర్ ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఎంపీపీ కొండ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామ ప్రజలు రోజు గ్రంథాలయానికి వచ్చి చదువుకోవాలని పోటీ పరీక్షలకు సంబంధించిన బుక్స్, న్యూస్ పేపర్స్ అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా కిసాన్ అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ అరిఫ్ స్పెషల్ ఆఫీసర్ హేమలత,.పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయం మాజీ డైరెక్టర్ గుడిసె గట్టయ్య యాదవ్. జిల్లా గ్రంథాలయం ఇన్చార్జి భారతి, రెడ్డి సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి .నాయకులు పోయిల బాబు.ముస్కుల రమేష్ రెడ్డి, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 2022 - 2023 విద్యా సంవత్సరంలో ఎక్లాస్ పూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు



**మంథని (ప్రశ్న న్యూస్ )** ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు 10 జిపిఏ సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. చిన్న వయసులోనే పెద్ద మనసుతో విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసిన విద్యార్థులు శ్రీనివాస్ శివమణి కోమల్ కుమార్ చరణ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఇతర ఉపాధ్యాయులు కుమార్ సంతోష్ కుమార్ కుమారస్వామి సుచిత్ర వరలక్ష్మి అభినందించారు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# 2023 - 2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు సీఐ పంపిణీ చేశారు



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ బాలురు మంథని పాఠశాలలో. సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకట సాయి పాఠశాల పదవ తరగతి పరీక్ష రాయ బోయ 40 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, చాకుమర్లు ,ఎరేజర్స్ పెన్సిల్స్.



బహూకరించడం జరిగింది. ఈ సందర్భంలో సిఐ మాట్లాడుతూ విద్యార్థులు పేద కుటుంబాల నుండి గవర్నమెంట్ పాఠశాలలో చదువుతారు కనుక వారు చదువు పైన శ్రద్ధ పెట్టాలని , చదివే మనకు మంచి భవిష్యత్తు ఇస్తుందని చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని. చదువుకుంటే విద్యార్థులు మంచి ఉన్నత స్థానంలో ఉంటారని మంథని సిఐ సూచించారు. అదేవిధంగా ఎస్ఎస్సి ఎగ్జామ్స్ రాయబోయే తరుణంలో ఏ విధమైన ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష పేపర్ చదివి అన్ని అంశాలను కూడా పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఎం రవికుమార్ ,రాజిరెడ్డి , డాక్టర్ దొమ్మటి రవి మహేందర్ , ఉమా సుందరి,శ్రీనివాస్, శంకర్ ,వినీత , శారద తదితరులు పాల్గొన్నారు

# బండారి లేఔట్‌లో ఉచిత హెల్త్ క్యాంప్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ కాలనీలో శనివారం యశోద హాస్పిటల్, హైటెక్ సిటీ సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. రోడ్ నెంబర్ 3బి కమ్యూనిటీ హాల్‌లో భండారి లేఔట్ సంక్షేమ సంఘం (బిఎల్ఎస్ఎస్), మనబ్-సేవ అనే ఎన్జీవో ఇరువురి సహకారంతో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంప్‌లో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఆప్తమోలజి, డెంటల్ పరీక్షలు నిర్వహించారు. వయోవృద్దులు, మహిళలు సుమారు 300 మంది కాలనీవాసులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వాసన్ ఐ కేర్ ద్వారా కంటి పరీక్షలు, ప్రైమ్ రిహాబ్ సొల్యూషన్స్ ద్వారా చిన్నపిల్లలకు, పెద్దలకు హియరింగ్ స్క్రీనింగ్ నిర్వహించారు.

# మిస్టరీగా జీడీపీ గణాంకాలు..

**- భారత్ పెద్ద మార్కెట్ కాదు..**

**- అపోహ నుంచి బయటకు రావాలి**

**- మాజీ సీఈఏ అరవింద్ సుబ్రమణియన్**

**న్యూఢిల్లీ :** ప్రపంచంలో అత్యంత వేగవంతమైన వృద్ధి సాధిస్తున్న దేశంగా చూపిస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా జీడీపీ గణాంకాలు ఒక మిస్టరీగా ఉన్నాయని మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వయిజర్ (సీఈఏ) అరవింద్ సుబ్రమణియన్ అభివర్ణించారు. 2023 క్యాలండర్ సంవత్సరం చివరి మూడు నెలల్లో భారత ఆర్థిక వ్యవస్థ విశ్లేషకుల అంచనాల్ని మించి 8.4 శాతం వృద్ధిచెందినట్టు ఇటీవల గణాంకాలు వెలువడ్డాయి. ఈ అంకె మూడున్నర ఏండ్ల గరిష్ఠస్థాయి. అలాగే తొలి త్రైమాసికం జీడీపీ వృద్ధి రేటును 7.8 శాతం నుంచి 8.2 శాతానికి, ద్వితీయ త్రైమాసికం వృద్ధి రేటును 7.6 శాతం నుంచి 8.1 శాతానికి పెంచుతూ జాతీయ గణాంకాల శాఖ (ఎన్ఎస్ఓ) సవరించింది. ఈ డాటాపై సుబ్రమణియన్ ఒక సదస్సులో మాట్లాడుతూ 'తాజా జీడీపీ అంకెలపై అభిప్రాయాన్ని నేను నిజాయితీగా మీకు తెలియచేస్తున్నా, వాటిని నేను అర్థం చేసుకోలేకపోతున్నా. అవి పూర్తిగా మాయాస్పదమైనవి. అవి ఏమిటో తెలియడం లేదు' అని వ్యాఖ్యానించారు. 'ప్రైవేటు వినియోగం 3 శాతమే ఉన్నా, ఆర్థిక వ్యవస్థ ఏడున్నర శాతం వృద్ధిచెందడంగ్భ్రాంతి కలిగించే అంశమని అన్నారు. తాజా డాటాలో జరిగిన తప్పుల్ని తొలగిస్తే, 2024 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన వృద్ధి అంచనా 7.6 శాతానికి బదులు వాస్తవ వృద్ధి రేటు 4.3 శాతం ఉంటుందని సుబ్రమణియన్ విశ్లేషించారు. పెట్టుబడులకు భారత ఆర్థిక వ్యవస్థ చాలా మంచి కేంద్రం అన్న బజ్ ఉన్నప్పటికీ, గత కొద్ది త్రైమాసికాలుగా, కొద్ది సంవత్సరాలుగా పెట్టుబడులు తీవ్రంగా తగ్గుతున్నాయని మాజీ సిఈఏ వివరిస్తూ 'మీరు చూస్తే, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వాస్తవానికి పడిపోయాయి' అని చెప్పారు. 'భారత్ పెట్టుబడులకు ఆకర్షణీయమైన ప్రదేశం అయితే, ఎందుకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడం లేదు' అని ప్రశ్నించారు. ప్రైవేటు పెట్టుబడులు, కార్పొరేట్ పెట్టుబడులు 2016 స్థాయికంటే దిగువనే ఉన్నాయన్నారు.భారత్ పెద్ద మార్కెట్ కాదు.. అపోహ నుంచి బయటకు రావాలిఒక ప్రశ్నకు సీఈఏ స్పందిస్తూ ఇండియా పెద్ద మార్కెట్ అనే అపోహ నుంచి భారతీయులు బయటకు రావాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ జీడీపీ 3 ట్రిలియన్ డాలర్లకుపైబడి ఉండగా, మధ్యతరగతి వర్గాల మార్కెట్ 750 బిలియన్ డాలర్లు మాత్రమేనని, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ఇది 20-30 ట్రిలియన్ డాలర్లు ఉంటుందని, దీంతో మనం పోల్చుకోవచ్చన్నారు. 'దేశీయ మార్కెట్ ఆధారంగా మనం వృద్ధిచెందవచ్చని ఆలోచించడం పొరపాటు. మన జడ్జిమెంట్‌లో అది పెద్ద తప్పు' అని వ్యాఖ్యానించారు. ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత తయారీ ఉత్పత్తుల వృద్ధి రేటు 15 శాతం లేకుండా, 7-8 శాతం వృద్ధిని ఏ దేశం సాధించలేదని వివరించారు.

## రానున్న సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత, తదితర పలు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర సిఎస్ డా. కే.ఎస్ జవహర్ రెడ్డి

**విజయవాడ** గ్రూప్- 1 పరీక్షలకు సంబంధించిన సూచనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై సూచనలు, పట్టా, డికెటి మరియు ప్రభుత్వ భూములకు సంబంధించి భూ సేకరణ ఉ ఆర్ఉఆర్ సమస్యలు, పీఉఆర్డీ, ఎన్ఆర్ఈజిఏ - కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, ఆరోగ్యం, వైద్యం ఉ కుటుంబ సంక్షేమం, జనన ఉ మరణ నమోదు చట్టంపై సూచనలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి గారు సమీక్ష నిర్వహించగా, సిఈఓ ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పించగా, తిరుపతి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు..సిఈఓ మాట్లాడుతూ ఈ రోజు ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల సంఘం ప్రకటించనున్నారు అని, ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందనీ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పక్కాగా అమలు చేయాలనీ దిశా నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్డీసి మురళి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాస రావు, డిపీఎంఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్ పోస్ట్ నుండి అక్రమ తరలింపు పై ఉక్కుపాదం

**గరికపాడు** జగ్గయ్యపేట మండలం,గరికపాడు అంతరాష్ట్ర చెక్ పోస్టు నందు ఇతర రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ కి తరిలి వచ్చే ప్రతి వాహనాని చెక్ చేస్తున్న యస్.ఇ.బి,పోలీస్,వాణిజ్య పన్నుల శాఖ మరియు రోడ్డు రవాణా శాఖలు ముమ్మరంగా సిబ్బంది తనిఖీలు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ లోకి తరలిస్తున్న అక్రమ మద్యం,మాదకద్రవ్యాలను తరలిస్తున్న వ్యక్తులను,వారి వాహనాలను పట్టుకొని వారి పై కేసులను నమోదు చేసి, వాహనాలను సీజ్ చేయడం జరిగిందని యస్.ఇ.బి సిఐ కె.శ్రీధర్ తెలియజేశారు.ఇదేకాకుండా సరైన బిల్లులను,వాటికి సంబంధించిన సరైన పత్రాలను చూపించని నగదు, బంగారపు,సిల్వర్ ఆర్నమెంట్ వస్తువులను సైతం పట్టుకోవడం జరుగుతుందని వాణిజ్య పన్నుల శాఖ వారు తెలియజేసారు.ఇప్పటికే పలు కేసులు నమోదు చేయడం జరిగిందని వారు తెలియజేశారు.ఇతర రాష్ట్రాల నుండి ప్రయాణించే వ్యక్తులెవ్వరైన చట్ట వ్యతిరేకమైన అక్రమ లిక్కర్,మాదకద్రవ్యాలను,గంజాయి లాంటి వాటిని ఎటువంటి వాహనాల నుండి తరలించిన వారిపై కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్.ఇ.బి సిఐ కె.శ్రీధర్ తెలియజేశారు.సరైన ఆధార పత్రాలు,బిల్లులు లేని నగదు,ఆర్నమెంట్ బంగారు,సిల్వర్ వస్తువులను తరలించిన వాటిని సైతం సీజ్ చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు.

## కంటోన్మెంట్‌లో నివేదిత పోటి

**సికింద్రాబాద్..** కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య సోదరి నివేదిత మీడియా సమావేశం నిర్వహించారు. నివేదిత మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యే నా సోదరి లాస్య నందిత మరణం బాధాకరం. సంవత్సరంలోపు నాన్న, చెల్లి దూరమవ్వడంతో తెరుకోలేక పోతున్నాం. నాయకులు, ప్రజల అభీష్టం మేరకు పోటీలో ఉంటున్నాను. రాబోయే కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ తరపున బరిలో ఉంటాను. త్వరలోనే కేసీఆర్ ను కలిసి పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తాను. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశనంతరం ఉప ఎన్నికలో బరిలో ఉండనున్నట్లు వెల్లడించారు. అన్ని పార్టీలు ఉప ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు సహకరించాలని నేతలు విజ్ఞప్తి చేసారు.

## బీఆర్ఎస్ గోషామహల్ ఇన్ చార్జి నందకిషోర్ వ్యాస్ రాజీనామా



**హైదరాబాద్** బీఆర్ఎస్ గోషామహల్ ఇన్ చార్జి నందకిషోర్ వ్యాస్ పార్టీకి రాజీనామా చేసారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. తన రాజీనామా లేఖను కేటీఆర్ కి, తెలంగాణ భవన్ కి ప్యాక్స్ లో పంపించారు. సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేస్తున్న కృషికి ఆకర్షితుడినై తాను కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జాయిన్ అయినాని అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు

## తూర్పులో వైకాపా సంబరాలు

**విజయవాడ :** తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా దేవినేని అవినాష్ పేరు ఖరారు చేయటంతో వైసీపీ శ్రేణులు, దేవినేని అభిమానులు సంబరాలు చేసుకున్నారు. సీఎం జగన్ కి కృతజ్ఞత తెలుపుతూ బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తూర్పులో అవినాష్ ని భారీ మెజారిటీతో గెలిపించి జగన్ కి బహుమానంగా ఇస్తామని వైసీపీ నాయకులు అన్నారు..

## మీ ఇంట్లో మంచి జరిగితే జగన్‌కు ఓటెయ్యండి

**- వైసిపి యువ నాయకులు ప్రదీప్ రెడ్డి**

**కౌతాళం** మీ ఇంట్లో మంచి జరిగితే ముఖ్యమంత్రి జగన్ కు ఓటేయాలని మీ కుటుంబానికి లబ్ధి చేగురితే నాకు ఓటెయ్యండి అని అన్న ఏకైక దమ్మున్న ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్ రెడ్డి అని వైసిపి నాయకులు ప్రదీప్ రెడ్డి రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరపతి సంఘం బ్యాంకు ఆవరణలో వైయస్సార్ చేయూత వైయస్సార్ ఆసరా నాలుగో విడత జగనన్న పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైసిపి యువ నాయకులు ప్రదీప్ రెడ్డి మండల నాయకులు ప్రహ్లాద చారి ఎంపీపీ అమరేశప్ప ,కోఆప్షన్ నెంబర్ మహబూబ్, హజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ...మహిళా సాధికారత కు అధిక ప్రాధాన్యమిస్తున్న వైఎస్ జగన్ ప్రభుత్వం.నాడు నేడు పాలనలో వ్యత్యాసానికి పదేళ్ళ మీ బ్యాంకు స్టేట్ మెంట్లే తిరుగులేని సాక్ష్యం.వైయస్ఆర్ చేయూత తో 4518 మంది మహిళా లబ్ధిదారులకు రూ.8 కోట్ల .47 లక్షల ఆర్థిక సాయం , వైయస్ఆర్ ఆసరా పథకం ద్వారా 843 మంది అక్కాచెల్లెమ్మలకు నేరుగా వారి ఖాతాల్లోకి 3కోట్ల 27 లక్షలు జమ చేయడం జరిగిందనీ పేర్కొన్నారు..మహిళా పక్షపాత ప్రభుత్వంగా అక్కాచెల్లెమ్మలు సంతోషంగా ఉండాలని విద్యా, ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారతతో గొప్పగా ఎదగాలనే మనస్థత్వం మన జగనన్న ప్రభుత్వ లక్ష్యం అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కృష్ణంరాజు, మండల నాయకులు ప్రహ్లాద చారి, ఎంపీపీ అమరేశప్ప, కోఆప్షన్ నెంబర్ మహబూబ్, సర్పంచ్ పాల్ దినకర్ ,బుజ్జి స్వామి మాజీ ఎంపిటిసి చౌదరి బసవ,రజహమద్, లింగన్న గౌడ్, ఏపీవో రాజశేఖర్ మరియు సీసీలు పొదుపు మహిళలూ, చేయూత మహిళలు భారీగా తరలి వచ్చారు.

## కాళహస్తిలో అఖండ దీపారాధన

దక్షిణ కైలాసంగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భాగంగా రాత్రి ఆలయంలో పల్లకిలో స్వామి అమ్మవారిని కొలువు తీర్చి ఆలయ ఆవరణంలో ఊరేగింపుగా జ్ఞాన ప్రసూనాంబ వద్ద ఉన్న పల్లకిలో స్వామి అమ్మవారికి పుష్పాలతో సుందరంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆపై నైవేద్యం అఖండ దీపారాధన కుంభ హారతి నక్షత్ర హారతి సమర్పించారు.

## కంట తడిపెట్టుకున్న వీర మహిళలు

**అనంతపురం** పార్టీని నమ్ముకున్న వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అనంతలో వీర మహిళలు కన్నీటి పర్యంతమవుతున్నారు.పార్టీ టిక్కెట్లు విషయంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి నాయకులకు తగిన న్యాయం చెయాలని కోరుతున్నారు.పొత్తులో బాగంగా పార్టీ మిత్రపక్షాలకు టిక్కెట్లను కేటాయించే క్రమంలో తమ శ్రమను గుర్తించి టిక్కెట్లును కేటాయిస్తే గెలిపించి బహుమతిగా ఇస్తామని చెబుతున్నారు.తమను పార్టీ అధిష్టానం గుర్తించాలని అధినేత పవన్ కు విన్నవించుకుంటున్నారు.

## సోమిరెడ్డిని వదలించుకన్న సర్వేపల్లి ప్రజలు

**- మంత్రి కాకాణి**

**నెల్లూరు** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డిపై సెటైర్లు వేశారు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి.. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. సోమిరెడ్డికి రెండో జాబితాలో కూడా టికెట్ రాలేదు.. టికెట్ రాకపోతే చంద్రబాబును తిట్టాలి. ఆయన మీద బాధపడాలి.. కానీ, నామీద పోరాడానని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెబుతున్నారు అంటూ ఎద్దేవా చేశారు. ఇక, నా మీద పోరాడేందుకు సోమిరెడ్డి సరిపోడు.. ప్రజల కోసం.. పార్టీ కోసం బతికానని చెబుతున్నారు. ప్రజలను ఆయన దోచుకున్నారని దుయ్యబట్టారు. సోమిరెడ్డి పట్ల చంద్రబాబు చాలా ఉదారంగా వ్యవహరించారు.. గత ఎన్నికల్లో ఓటమిపాలైనా ఎమ్మెల్సీని చేసి మంత్రి పదవి ఇచ్చారన్న ఆయన.. సర్వేపల్లి ప్రజలు సోమిరెడ్డిని వదిలించుకున్నారని.. కానీ, పార్టీ నాలుగు సార్లు అవకాశం ఇచ్చిందని గుర్తుచేశారు.

## అమలాపురంలో రెండో రోజు జనసేన నేతలు ఆందోళన

**అమలాపురం** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో రెండో రోజు జనసేన నేతలు ఆందోళనకు దిగారు. అమలాపురం టికెట్ జనసేనకు కేటాయించాలంటూ ఆందోళన చేపట్టారు. అమలాపురం టికెట్ ఎవరికీ కేటాయించకపోయినప్పటికీ రెండు రోజులగా ఆందోళన చేస్తున్ఆరు. నిన్న టిడిపి అభ్యర్థి పై ఐవిఆర్ఎస్ కాల్స్ రావడంతో టిడిపికి టికెట్ ఇచ్చేస్తున్నారని భావించి ఆందోళన చేన్నారుజ గడియార స్తంభం సెంటర్లో ఆందోళనకు దిగారు.

## బీసీలు,దళితులే అన్ని ఉద్యమాలకు సహకరించారు

**ముద్రగడ, కిర్లంపూడి :** కిర్లంపూడి ముద్రగడ పద్మనాభం నివాసంలో మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆశీస్సులతోనే ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైసిపి కండువా కప్పుకోవడం జరిగిందన్నారు. పదవులు ఆశించి పార్టీలో చేరలేదన్నారు. పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తానన్నారు. 19 51 నుండి సినీ ప్రపంచం తెలుసు. 1962 సంవత్సరం నుండి రాజకీయం తెలుసు. పవన్ కళ్యాణ్ సినీ హీరో అయితే నేను రాజకీయ హీరో. పత్తిపాడు నియోజకవర్గం నాకు రాజకీయ భవిష్యత్తు నిలబెట్టిందన్నారు. ఏ ఉద్యమం చేసినా మాకు అండగా బీసీలు,దళితులు 80 శాతం ఉంటే నా కులస్తులు మాత్రం 20 శాతమే ఉండేవారిని ముద్రగడ్డ అన్నారు. బీసీలు దళితులే అన్ని ఉద్యమాలకు సహకరించారన్నారు.

## వాజేడులో మద్యం సిండికెట్ కిక్కు

**- దారి పొడగునా బెల్ట్ షాపుల దర్శనం**

**- చోద్యం చూస్తున్న ఆబ్కారీ శాఖ అధికారులు**

**ములుగు** ములుగు జిల్లా వాజేడు మండలంలో మద్యం షాపుల నిర్వాహకులకి ఆబ్కారీ శాఖ అధికారుల అండదండలు పుష్కళంగా ఉండటంతో మద్యం వ్యాపారుల ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మండలంలో ఎప్పుడు లేనంతగా మద్యం షాపు నిర్వాహకుల ఆగడాలు మితిమీరి పోయాయని అధికారులు సైతం ముక్కున వేలు వేసుకుంటున్నారు.వాజేడు నుండి మద్యం ఒక్కో క్వాటర్, బీర్ల బాటిల్ పై 20 నుండి 30 రూపాయలు అధికంగా వసూల్ చేస్తూ ఛత్తీస్ ఘర్ రాష్ట్రానికి మద్యం తరలి వెళ్తున్న దాఖలాలు ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు నిమ్మకి నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు.

మద్యం షాపుల యజమానులు సిండికెట్ అవ్వడం వలన మద్యం షాపులని వారు నిర్ణయించిన సమయంలో తెరిచి వారికి ఇష్టమైన సమయంలో మూయడం మద్యం మొత్తం మండలంలోని బెల్ట్ షాపులకి తరలించడం వలన పేద, మధ్య తరగతి కుటుంబాలకి చెందిన మద్యం ప్రియులు ఒక్కో మద్యం బాటిల్ పై 30 నుండి 50 రూపాయలు అధికంగా చెల్లించి తాము కష్టపడి సంపాధించినదంత బెల్ట్ షాపులకే దారపోయాల్సి వస్తుందని ఈ కారణంగా వారి కుటుంబాల్లో గోడవలకి సైతం దారి తీస్తున్నాయి.వాజేడు మండలంలో మండపాక నుంచి మొదలు చంద్రుపట్ల వరకు దారి పొడగునా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలిసి రాత్రి పగలు అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలు జరగడంతో మందుబాబుల కిక్కు ఎక్కువ అయి గొడవలు జరిగిన దాఖలాలు కూడా ఉన్నాయి.ఇప్పటికైనా నూతన తెలంగాణా ప్రభుత్వం బెల్ట్ షాపుల ను తొలగించి సంబంధిత శాఖాధికారులను తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సరైన ఆహారపు అలవాట్ల ద్వారా సంతాన సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు

**- రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొ డాక్టర్ బంగారి స్వామి**

**- ఉచిత ఐవిఎఫ్ క్యాంపులో లక్కీ డ్రా ద్వారా 10 మంది దంపతులు ఎంపిక**




**కరీంనగర్** నేడు సమాజంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య సంతానలేమి అని, ఆరోగ్యకరమైన అలవాట్లు, ప్రతి రోజూ కనీస వ్యాయామం చేయడం, సరైన ఆహారపు అలవాట్ల ద్వారా సంతాన సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొ డాక్టర్ బంగారి స్వామి అన్నారు. శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్, రజనీ ఫెర్టిలిటీ సెంటర్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఐవిఎఫ్ క్యాంపు కి సంబంధించిన లక్కీ డ్రా ను శనివారం నిర్వహించారు. ఈ లక్కీ డ్రా కి ముఖ్య అతిధిగా ప్రముఖ యూ ట్యూబ్ సెలిబ్రిటీ మై విలేజ్ షో ఫేం శ్రీమతి గంగవ్వ హాజరై పది మంది దంపతులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం తన తల్లి గారైన కీ.శే.బంగారి లక్ష్మి జ్ఞాపకార్థం చేపట్టే సేవా కార్యక్రమాలలో భాగంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐ వి ఎఫ్ వైద్యురాలు డా.బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ పిల్లలు కలగపోవడానికి దంపతులు ఇద్దరి ప్రమేయం ఉంటుందని, దీనికి కేవలం స్త్రీని మాత్రమే బాధ్యురాలిని చేయొద్దని, సరైన వయస్సులో పెళ్లి, సరైన వయస్సులో పిల్లల్ని కనడం ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్ లో ఎలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం తో పాటు ముఖ్యంగా సంతానలేమి సమస్యలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశంలో యూ ట్యూబ్ ఫేం శ్రీమతి గంగవ్వ మాట్లాడుతూ పిల్లలు కాని దంపతులు ముఖ్యంగా మూఢ నమ్మకాల జోలికి పోకుండా సరైన సమయంలో వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా రవీంద్రా చారి, జనరల్ మేనేజర్ అరవింద్ రావు లతో పాటు సిబ్బంది మరియు 200 పేషెంట్లు పాల్గొన్నారు.

## బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన.

**- బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం**

**- ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటేశ్వరమ్మ.**

**నందికొట్కూరు** బాలికను రక్షిద్దాం బాలికను చదివిద్దాం అనే సందేశాన్ని దేశవ్యాప్తంగా వ్యాపింప



చేస్తామని ప్రమాణం చేస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. శనివారం మండల పరిధిలోని కోళ్ల భాపురం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో అంగన్ వాడీ కార్యకర్త అరుణ దేవి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ బాలికల కోసం బేటి బడావో బేటి పడావో అనే పథకాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారని తెలిపారు. దేశంలో ఆడపిల్లల చుట్టూ తిరుగుతున్న సమస్యలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం చే ఒక చొరవన్నారు. లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం, ఆడపిల్లల హక్కులపై దృష్టి సారించడం, బాలిక పిల్లల విద్యలో ప్రవేశాన్ని సాధించడం, ఆడ శిశు హత్యలను అరికట్టాలని, ప్రతి ఆడపిల్లకు నాణ్యమైన విద్య అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్ సావిత్రి, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల బడ్జెట్ ఫిక్స్ చేసిన ఈసీ

**న్యూఢిల్లీ** ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చును ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. పార్లమెంట్ అభ్యర్థులు రూ.90 లక్షల వరకు ఖర్చు పెట్టొచ్చు. అసెంబ్లీకి పోటీ చేసే వారు రూ.38 లక్షల వరకు ఖర్చు పెట్టొచ్చు

## ప్రజాగళం భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**




చిలకలూరిపేట నియోజకవర్గం లో జరగబోయే ప్రజాగళం భారీ బహిరంగసభ కి సంబంధించి సన్నాహక సమావేశం స్థానిక పద్మావతి నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు మరియు జనసేన పార్టీ సమన్వయకర్త యడవల్లి విశ్వనాథ్,1వవార్డ్ తెలుగుదేశం కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున జనసేన నాయకులు పిడతల సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో చారిత్రాత్మక సంచలనం ప్రజాగళం మీటింగ్ అని రేపు చిలకలూరిపేట మండలం బొప్పూడి లో జరగబోవు సభకు నంద్యాల నియోజకవర్గ నుంచి తెలుగుదేశం మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో తరలి రావాలని పిలుపు ఇచ్చారు. అంతేకాకుండా జగన్ కు కౌన్ డౌన్ స్టార్ట్ అయిందని ఈ ప్రజలు అరాచక పాలన నుంచి విముక్తి పొందే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలుగుదేశం జనసేన ప్రభుత్వాన్ని 2024లో ఏర్పాటు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి , జనసేన నాయకులు పబ్బతి రవి, గుల్లి , హరి , సందీప్, సాయి జయంత్, అమర్నాథ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా 19 మంది లబ్ధి దారులకు 29లక్షల 79వేల విలువగల చెక్కుల పంపిణీ...

**- ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి**

**నంద్యాల** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శనివారం నంద్యాల నియోజకవర్గానికి సంబందించి 19 మంది లబ్ధి దారులకు 29లక్షల 79వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. లబ్దిదారుల తరుపున సీఎం జగన్మోహన్రెడ్డి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ హాజరయ్యారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ...ఆరోగ్యశ్రీ పథకం క్రింద వర్తించని వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి చికిత్సల కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు.
నేడు 19 మంది లబ్ధిదారులకు 29లక్షల 79వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికి నంద్యాల నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా 6కోట్ల69లక్షల55వేల500 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. లబ్దిదారుల తరుపున సీఎం జగన్మోహన్ రెడ్డి కి , ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అద్దగల్ల మల్లికార్జున, వైసిపి నాయకులు కానాల జగదీశ్వర్ రెడ్డి, కొత్తపల్లె బాల వెంకటరెడ్డి, చింతకుంట్ల భాస్కర్ రెడ్డి, పెద్దకూటల శివ నాగిరెడ్డి

# సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి

- క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఎలాంటి ఘటనలకు తావులేకుండా ఎన్నికలు జరిగేలా ప్రణాళికా బద్ధంగా బందోబస్తు ఏర్పాటు చేయాలి
- కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్



**బద్వేలు** రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశించారు. బద్వేలు పట్టణం లోని మునిసిపల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు లో బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో రెండో దశ వర్క్ షాప్(శిక్షణా కార్యక్రమం) నిర్వహించారు. చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్.పి గారు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ క్రిటికల్(క్లిష్టతర / సమస్యా త్మక) పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదు తో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినపుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో మైదుకూరు డి.ఎస్.పి వెంకటేశులు, సి.ఐ లు, ఎస్.ఐ లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి కడప జిల్లాలో వైసిపి ఎమ్మెల్యే

- అభ్యర్థులు వీరే - ఒక్క రాజంపేట మినహా మిగిలిన అభ్యర్థులు సిట్టింగ్ ఎమ్మెల్యేలే



**బద్వేలు** ఉమ్మడి కడప జిల్లాలో ఒక రాజంపేట అసెంబ్లీ మినహా అన్ని అసెంబ్లీ స్థానాలకు సిట్టింగ్ ఎమ్మెల్యే లను అభ్యర్థులుగా ప్రకటించారు శనివారం మధ్యాహ్నం విడువలపాయలో ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు వై జగన్మోహన్ రెడ్డి సమక్షంలో అభ్యర్థుల ప్రకటన జరిగింది బద్వేలు అభ్యర్థిగా డాక్టర్ సుధా కడప అభ్యర్థిగా ప్రస్తుత ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష పులివెందుల అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కమలాపురం అభ్యర్థిగా రవీంద్రనాథ్ రెడ్డి జమ్మలమడుగు అభ్యర్థిగా సుధీర్ రెడ్డి రైల్వే కోడూరు అభ్యర్థిగా శ్రీనివాసులు మైదుకూరు అభ్యర్థిగా రఘురాం రెడ్డి ప్రొద్దుటూరు అభ్యర్థిగా శివప్రసాద్ రెడ్డి రాయచోటి అభ్యర్థిగా శ్రీకాంత్ రెడ్డి అభ్యర్థులుగా ప్రకటించారు కాగా రాజంపేట అభ్యర్థిగా కడప జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి ప్రకటించారు

### కడప ఎంపీగా అవినాష్ రెడ్డి

కడప పార్లమెంటు స్థానానికి ప్రస్తుత ఎంపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ్ముడు వైయస్ అవినాష్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు దీంతో కడప జిల్లా రాజకీయాలు వేడి ఎక్కాయి

# ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయం...

**కర్నూలు :** ఆంధ్రరాష్ట్రం కోసం అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. శనివారం స్థానిక చిల్డ్రన్స్ పార్క్ లోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూలమాలలు వేసి నివాళులర్పించినారు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిదన్నారు.. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు పొట్టిశ్రీరాములు చేసిన కృషి చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆయన చేసిన త్యాగం, పోరాటం నేటి యువతకు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందని అన్నారు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని, తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సర కాలంలో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడని అన్నారు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకట లక్ష్మమ్మ. చిల్డ్రన్స్ పార్క్ ఎండి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన ఎత్తేసినందుకు స్వాగతిస్తున్నాం

- టిఎన్ఎస్ఎఫ్ పెద్దపెల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ఎండి వాజిద్




**కమాన్ పూర్** పదో తరగతి పరీక్షల్లో ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన ఎత్తివేసినందుకు స్వాగతిస్తున్నామని టిఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు అన్నారు. . మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సమయంలో ఒక్క నిమిషం ఆలస్యంగా ఎగ్జామ్ హాల్లోకి అనుమతించేవారు కాదు .. మరి ఇప్పుడు.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవ తరగతి పరీక్ష సమయంలో ఒక్క నిమిషం నిబంధనాన్ని ఎత్తేయడాన్ని ఆ సమయాన్ని ఐదు నిమిషాలుగా వచ్చినా గాని విద్యార్థులను పరీక్ష హాల్లో అనుమతించాలని నిర్ణయం తీసుకోవడం ఈ విషయంపై టిఎన్ఎస్ఎఫ్ స్వాగతం ఇస్తుంది ఈ విధంగా విద్యార్థులపై ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది పరీక్ష గది లో అన్ని సౌకర్యాలు తాగడానికి మంచినీరు అయినా గాని చీకటిగా లేకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. విద్య అధికారులు కల్పించాలని కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రెమ్మ సతీష్. రాజేష్ జునేత్ శీను. పాల్గొన్నారు

# కవిత అరెస్టును నిరసిస్తూ జవహర్ నగర్‌లో భారీ ధర్నా

**మేడ్చల్** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. జవహర్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బాలాజీ నగర్ చౌరస్తాలోని నిరసనలు మిన్నంటాయి. బీజేపీతో పాటు మోదీకి 'ఈడీ'గం చేస్తున్న దర్యాప్తు సంస్థకు వ్యతిరేకంగా నగర బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు చేపట్టాయి.లోక్సభ ఎన్నికల ముందర కావాలనే కవితను అరెస్టు చేశారని బీఆర్ఎస్ నేతలుమండిపడ్డారు. నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేస్తూ, రాజకీయంగా ఎదుర్కోలేకనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలకు తెర లేపారని ధ్వజమెత్తారు. ఆడబిడ్డ అని కూడా చూడకుండా రాత్రివేళ హడావుడిగా ఢిల్లీకి తరలించిన తీరుపై కార్యకర్తలు, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ ఆరెస్ట్‌కు నిరసనగా ధర్నా

**ఇబ్రహీంపట్నం** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సాగర్ హైవే పై బిఆర్ఏస్ శ్రేణుల భారీ ధర్నా నిర్వహించి మోది దిష్టి బొమ్మ దగ్ధం చేశారు కార్యక్రమంలో బిఆర్ఏస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మల్కాజిగిరిలో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ నిరసిస్తూ మల్కాజిగిరి నియోజకవర్గం లోని మల్కాజిగిరి కూడలి వద్ద బిఆర్ఎస్ నేతలు నిరసన. మోదీ కి వ్యతిరేకంగా నినాదాలు, కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ కార్పొరేటర్లు , ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు

### పరిగిలో

వికారాబాద్ జిల్లా,పరిగి ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా పరిగి పట్టణంలోని బస్టాండ్ వద్ద మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్లా కార్డులు పట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం అన్నారు. ఎన్నికల ముందు భారతీయ జనతా పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయడానికి కాంగ్రెస్, బిజెపి పార్టీ లు కుట్ర పన్నాయని అన్నారు. మాది ఉద్యమ పార్టీ అని వేధింపులు, కుట్రలు, కొత్తేమీ కాదని న్యాయపరంగా ఎదుర్కొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్, ఎంపీపీ అరవింద్ రావు, జడ్పిటిసి నాగిరెడ్డి, పి ఎస్ సి ఎస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ గారు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ గారుబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పాతబస్తి

హైదరాబాద్ పాతబస్తీ యకతపూర నియోజకవర్గం లోని ఐ స్ సడన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామా స్వప్న సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా ఐ స్ సడన్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వప్న సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కుట్ర పన్ని ఈడి అధికారులు దాడులు చేసి అరెస్టు చేయడం సరైనది కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో భాస్కర్, కార్తీ, నర్సిహ్మ, శివ తదితర నాయకులు పాల్గొన్నారు....

# ముస్లింలకు తీరని ద్రోహం చేసింది జగనే

- ముస్లింల పథకాల రద్దు చేశాడు...దాడులు చేయించాడు
- బీజేపీతో పొత్తుపై వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలి
- రాష్ట్ర భవిష్యత్తు కోసమే మూడు పార్టీల పొత్తు
- చరిత్రలో నిలిచేలా చిలకలూరిపేట సభ
- నేతల టెలీకాన్ఫరెన్స్ లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

**అమరావతి** బీజేపీతో పొత్తు ప్రకటన అనంతరం వైసీపీ తప్పుడు ప్రచారానికి దిగుతోందని, పూర్తి స్థాయిలో దాన్ని తిప్పికొట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు సూచించారు. ముస్లింలకు జగన్ ఏమీ చేయలేక మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్లు కాపాడింది టీడీపీనే అని, పార్టీ తరపున నాడు న్యాయస్థానంలో వాదించేందుకు న్యాయవాదులను నియమించామని గుర్తు చేశారు. పార్టీ నేతలతో శుక్రవారం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...'మతసామరస్యాన్ని కాపాడామన్నారు.

ఉర్దూ యూనివ్సిరిటీ, హజ్ హౌస్ లనిర్మాణంతో పాటు ఉర్దూ బాషను రెండో అధికారిక బాషగా చేశాం. పండుగ సమయంలో రంజాన్ తోఫాతో పాటు, దుల్హన్ పథకంతో ముస్లింలను ఆదుకున్నాం. టీడీపీ ముస్లింల కోసం తీసుకొచ్చిన 10 పథకాలను జగన్ రద్దు చేశారు. వాలంటర్లను ఇంటింటింటికి పంపి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు...దాన్ని పూర్తి స్థాయిలో ఎండకట్టాలి. రాష్ట్రంలో అన్ని వర్గాలు జగన్ వంచనకు గురయ్యాయి. సామాజిక న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీనే. కావాలనే కొన్ని కులాలను జగన్ ఎదగనీయకుండా అనగదొక్కారు. చిలకలూరిపేట సభను చారిత్రాత్మకంగా నిర్వహించబోతున్నాం. పొత్తు ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలి. ప్రజల గెలవాలి...రాష్ట్రం నిలవాలి అన్న సంకల్పంతోనే ముందుకు వెళ్తున్నాం. ఎవరికి ఎన్ని సీట్లు అనేది ముఖ్యం కాదని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడం అందరి బాధ్యత. పొత్తులో భాగంగా ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ఉండాలి. ఎవరూ తక్కువ కాదు...ఎక్కువ కాదు. సమిష్టి నాయకత్వం, పద్ధతి ప్రకారం నడుస్తున్నాం.

పొత్తులో భాగంగా టీడీపీపై పవిత్రమైన బాధ్యత ఉంది. మూడు పార్టీల నేతలు ఏకతాటిపైకి రావాలి. జగన్ అరాచకాలతో రాష్ట్రం విధ్వంసం అయింది. కేంద్రసాయం ఉంటే రాష్ట్రాభివృద్ధికి నిధులు వస్తాయి. కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉంటే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రచారంలో ఎవరు ముందుంటారో వారిదే యుద్ధంలో పైచేయి అవుతుంది. జాతీయ మీడియా సర్వేలతో మనమే గెలుస్తామని తేలిపోయింది. 20 పార్లమెంట్ లు గెలుస్తామని చెప్తున్నారు..మరింత కృషి చేస్తే 25కు 25 గెలుస్తాం. దొంగ ఓట్లు పడటానికి అవకాశమే ఉండకూడదు. జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనపైనే ఉంది. ప్రతి ఒక్కరూ ఐదేళ్లుగా ప్రాణాలకు తెగించి పోరాడారు. సీట్లు త్యాగం చేసిన వారికి ఎమ్మెల్సీలు, చైర్మన్లుగా అవకాశం కల్పిస్తాం. ఎవరి త్యాగాలూ వృథాకావు.' అని చంద్రబాబు అన్నారు.

# సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగివుండాలి

**ఖమ్మం** సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘ నియమ, నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. సెక్టార్ అధికారుల విధులు మూడు అంచెలుగా వుంటాయని, పోలింగ్ కు 72 గంటల ముందు, పోలింగ్ కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజున విధులు కీలకమని అన్నారు. సెక్టార్ అధికారులు వల్నరబులిటి మ్యాపింగ్ చేయాలన్నారు. వల్నరబులిటి గ్రూప్స్, ఎవరు చేస్తున్నారు గుర్తించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేయాలన్నారు. గడచిన ఎన్నికల్లో 10 శాతం కంటే తక్కువ పోలింగ్, 90 శాతం కంటే ఎక్కువ పోలింగ్ జరిగి, ఒకే అభ్యర్థికి 75 శాతం కంటే ఎక్కువ ఓట్లు పోలయిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ ప్రక్రియ ఆగిన కేంద్రాలు, ఏఎస్ డి జాబితా అసాధారణంగా ఉన్న పోలింగ్ కేంద్రాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లు స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటుహక్కు వినియోగించుకొనేలా నమ్మకం కలిగించాలన్నారు. సెక్టార్ అధికారులు గత ఎన్నికల్లో పోలింగ్ శాతం, జెండర్ రేషియో చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత రెండు ఎన్నికల్లో ఎంసిసి అతిక్రమణలపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఒక సెక్టార్ అధికారికి గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాల కేటాయింపు ఉంటుందని, సెక్టార్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. సి-విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం కల్పించి, పెద్దఎత్తున యువత తో యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు.

1950 కాల్ సెంటర్ పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. స్థానిక యువతతో సమావేశాలు ఏర్పాటుచేసి, వారికి అవగాహనతో పాటు చైతన్యం కల్పించాలన్నారు. ఇవిఎం ల రవాణా చాలా2జాగ్రత్తగా చేయాలన్నారు. ఇవిఎం ల రవాణాను జిపిఎస్ ఉన్న క్లోస్డ్ వాహనంలోను, ఎస్కార్ట్ తోపాటు చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారులు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, అప్రమత్తంగా వుంటూ, సమర్థవంతంగా నిర్వర్తించాలని అయన తెలిపారు.

# కవిత అరెస్ట్‌పై సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ** ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో నేడు అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆమెను ఢిల్లీ తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పరిణామాలపై సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. 161 సీఆర్పీసీ ప్రకారం మహిళలు విచారణ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, విచారణ అధికారులే మహిళల వద్దకు వస్తారని వివరించారు. గతంలో ఈడీ అధికారులు కవితను ఢిల్లీకి పిలిచారని, దాంతో కవిత తరపు వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారని వెల్లడించారు. అయితే... తాము కవితను విచారిస్తున్నది పీఎంఎల్ఏ చట్టం కింద అని, సీఆర్పీసీకి పీఎంఎల్ఏకి తేడా ఉందని ఈడీ సుప్రీంకోర్టుకు తెలిపిందని లక్ష్మీనారాయణ గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు తుది నిర్ణయం ఇంకా వెలువడలేదని తెలిపారు. "ఈ కేసును సుప్రీంకోర్టు ఈ నెల 19కి వాయిదా వేసింది. ఒక కేసులో వ్యక్తిని అరెస్ట్ చేసే అధికారాలు దర్యాప్తు సంస్థలకు ఉంటాయి. అది ఈడీ కావొచ్చు, సీబీఐ కావొచ్చు, స్థానిక పోలీసులు కావొచ్చు. కవితను అరెస్ట్ చేశారు కాబట్టి రేపు ఢిల్లీలో మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి. ఎందువల్ల అరెస్ట్ చేయాల్సి వచ్చింది అనేది ఈడీ అధికారులు మేజిస్ట్రేట్ ముందు చెప్పాల్సి ఉంటుంది. అదే సమయంలో కవిత న్యాయవాది కూడా అక్కడ వాదనలు వినిపించవచ్చు. మేం దర్యాప్తు సంస్థతో సహకరిస్తున్నప్పటికీ ఇలా అరెస్ట్ చేయడం కరెక్ట్ కాదు అని మేజిస్ట్రేట్ కు వివరించవచ్చు. ఇరువురి వాదనలు విన్న తర్వాత మేజిస్ట్రేట్ నిర్ణయం తీసుకుంటారు" అని లక్ష్మీనారాయణ వివరించారు. ఇక, ట్రాన్సిట్ వారెంట్ లేకుండా కవితను ఢిల్లీ ఎలా తరలిస్తారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కూడా లక్ష్మీనారాయణ స్పందించారు. "సాధారణంగా మహిళలను సూర్యాస్తమయం నుంచి సూర్యోదయం వరకు అరెస్ట్ చేయకూడదు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో అలా అరెస్ట్ చేయాల్సి వస్తే మేజిస్ట్రేట్ నుంచి స్పెషల్ పర్మిషన్ తీసుకోవాలి. ఇది సీఆర్పీసీలో ఉండే సాధారణ ప్రొసీజర్. కానీ సీఆర్పీసీలోని అంశాలు తమకు వర్తించవని ఈడీ అధికారులు అంటున్నారు. ట్రాన్సిట్ వారెంట్ విషయానికొస్తే... క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం ఎవరినైనా అరెస్ట్ చేస్తే 24 గంటల్లోపు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి. ఇప్పుడు కవితను ఢిల్లీ తీసుకెళుతున్నారు కాబట్టి... విమాన ప్రయాణానికి లేదా రైలు ప్రయాణానికి పట్టే సమయాన్ని పరిగణనలోకి తీసుకుని ఆమెను మేజిస్ట్రేట్ ముందుకు తీసుకెళ్లాలి. ఆమెను ఢిల్లీ తరలించడానికి నాలుగు గంటల సమయం పడితే, ఆ నాలుగు గంటలు కలుపుకుని 28 గంటల్లోపు హాజరు పర్చాల్సి ఉంటుంది. అరెస్ట్ చేసిన వ్యక్తిని ఎలా హాజరుపర్చాలన్నది క్రిమినల్ ప్రొసీజర్ లో ఈ విధంగా ఉంటుంది. ఎవరినైనా అరెస్ట్ చేసినప్పుడు, ఆ వ్యక్తిని ఎందుకు అరెస్ట్ చేశామో ఆ వ్యక్తికి సంబంధించిన ఒకరికి సమాచారం అందించాలి. తాము ఎవరికి సమాచారం అందించామనేది కేస్ డైరీలో రాయాలి. కేస్ మెమో అందించి వాళ్ల సంతకం కూడా తీసుకోవాలి. అన్వేష్ కుమార్ కేసులో తీర్పు అనంతరం ఇలాంటి విషయాలపై స్పష్టత వచ్చింది. ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టు ఆదేశాల్లో ఉంటే, రేపు మేజిస్ట్రేట్ ఎదుట ఆ ఆదేశాలను కవిత న్యాయవాదులు సమర్పించవచ్చు. సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అరెస్ట్ చేస్తే మాత్రం అది సబబు కాదు" అని పేర్కొన్నారు. అదే సమయంలో, ఎన్నికల ముందు బీఆర్ఎస్ ను దెబ్బతీసే ఉద్దేశంతో ఈ అరెస్ట్ చేశారన్న వాదనలపై కూడా మాజీ జేడీ స్పందించారు. ఒకవేళ, ఇందులో రాజకీయ అంశాలు ఉన్నాయని కవిత భావిస్తే ఆ అంశాలను రేపు మేజిస్ట్రేట్ ఎదుట ప్రస్తావించవచ్చని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సమయంలో రాజకీయ ప్రేరేపితంగా ఇలా అరెస్ట్ చేశారన్నది వారు తమ వాదనల్లో పేర్కొనవచ్చని అన్నారు.

# ఏపీ మహిళా కమిషన్ చైర్మన్‌గా గజ్జల లక్ష్మి

**విజయవాడ** ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ గా గజ్జల లక్ష్మిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఇటీవల ఏపీ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ పదవికి వాసిరెడ్డి పద్మ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# సింగనమల నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరాంజనేయులు

**సింగనమల** సింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎం వీరాంజనేయులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ సింగనమల నియోజవర్గ సమన్వయకర్తగా నియమించడంతో పాటు సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించినందుకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరియు అనంతపురం జిల్లా వైసీపీ జిల్లా కార్యదర్శి పైలా నరసింహయ్యకు, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డికి, సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీ రామ్ రెడ్డికి మరియు సింగనమల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# తుదిదశకు చేరుకున్న చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు

- చర్లపల్లిలో ప్రస్తుతం మనుగడలో నున్న లైన్లలోనే రైళ్లరాకపోకల నిర్వహణ



**చర్లపల్లి** చర్లపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి మరికొన్ని వారాల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగర ప్రాంతంలో రైళ్లు ప్రధానంగా మూడు ప్రధాన టెర్మినల్స్ అయిన సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు కాచిగూడ ద్వారా సేవలు అందిస్తున్నాయి. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్నరద్దీ అవసరాలను తీర్చడానికి, జంట నగరానికి పశ్చిమ భాగంలోని లింగంపల్లిని మరొక టెర్మినల్ స్టేషన్గా అభివృద్ధిచేయబడింది. ఇదే వరవడిని ముందుకు తీసుకెళ్ళే దిశలోభాగంగా చెర్లపల్లి రైల్వేస్టేషన్ను మరో టెర్మినల్ స్టేషన్గా అభివృద్ధి చేయబడుతుంది.చర్లపల్లి హైదరాబాద్ కు తూర్పు వైపున ఉంది. ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది మరియు ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానానికి సమీపంలో సౌకర్యవంతంగా ఉండడమే కాకుండా జంట నగర ప్రాంతంలో ఉన్న ఇతర రైలు టెర్మినల్స్లో రద్దీని తగ్గించడనీ మరియు ముఖ్యంగా నగరం తూర్పు భాగంలోని ప్రయాణీకులకు సేవలను అందించడానికి కూడా ఈ స్టేషన్ను టెర్మినల్ స్టేషన్గా అభివృద్ధి చేస్తున్నారు. స్టేషన్లో వచ్చే ఇతర ప్రధాన సౌకర్యాలు: బస్ బే, కోచ్ ఇండికేషన్ బోర్డులు మరియు రైలు సూచన బోర్డులతో పాటు 4-వీలర్, 3-వీలర్ మరియు టూ-వీలర్ వాహనాలకు తగిన స్థలం, అన్ని ప్లాట్ఫారమ్లలో పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్, యట్ ఏ గ్లాన్స్ బోర్డులు, 24 గంటలు సి. సి. టి. వి నిఘా వ్యవస్థ మొదలైనవి.

# ఎరిక్షన్‌ని గెలిపించండి... అభివృద్ధి చేసే బాధ్యత నాది

- టీడీపీలో చేరిన యర్రగొండపాలెం వైసీపీ నేతలు
- పసుపు కండువాకప్పి ఆహ్వానించిన నారా లోకేష్

**అమరావతి** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నేతలు టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. శుక్రవారం నాడు పలువురు వైసిపికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఉండవల్లి నివాసం వద్దకు రాగా, వారందరికీ యువనేత లోకేష్ పసుపుకండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం ఉంచి పార్టీలో చేరేవారందరికీ పార్టీ తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎరిక్షన్ బాబును మంచి మెజారిటీతో గెలిపించి తమవద్దకు తీసుకురావాలని, నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. పార్టీలో చేరినవారిలో పుల్లల చెరువు మండల పార్టీ కన్వీనర్ బోగులు వెంకటసుబ్బారెడ్డి, సర్పంచులు చిన్నపురెడ్డి రమణారెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మాగులూరి సామేలు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బోళ్ల పోలిరెడ్డి తదితరులు పార్టీలో చేరారు.

# వైసీపీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా విడుదల

ఒక్క అనకాపల్లి లోక్ సభ స్థానం మినహా మిగతా చోట్ల అభ్యర్థులను ఖరారు చేశారు. 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు గానూ.. సగం నియోజకవర్గాల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు పోటీ చేసే అవకాశం కల్పించినట్లు ధర్మాన ప్రసాద రావు తెలిపారు. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట బీసీలు పోటీ చేస్తున్నారని 11 లోక్ సభ స్థానాల్లో బీసీలను బరిలోకి దింపినట్లు ధర్మాన ప్రకటించారు. సామాజిక మార్పు దిశగా వైఎస్సార్సీపీ అభ్యర్థుల ప్రకటన ఉందన్నారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీల్లాంటి పదవుల్లో ఉన్న14 మందికి ఈసారి అసెంబ్లీ సీట్లు కేటాయించామన్నారు. ఎమ్మెల్యేల్లో 75 శాతం మంది గ్రాడ్యుయేట్లు, ఎంపీల్లో 88 శాతం మంది గ్రాడ్యుయేషన్ ఆపై చదువులు చదివిన వారు ఉన్నారని ధర్మాన తెలిపారు. 2023 డిసెంబర్ 11న వైఎస్సార్సీపీ తొలి జాబితాను ప్రకటించింది. ఇందులో భాగంగా మంగళగిరి, గాజువాక సహా 11 నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించింది. గత ఎన్నికల్లో 151 స్థానాల్లో గెలిచిన వైఎస్సార్సీపీ.. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో 32 మంది సిట్టింగ్‌లకు టికెట్ నిరాకరించింది. షెడ్యూల్ ప్రకారం సీఎం జగన్ మధ్యాహ్నం 12 గంటలో సమయంలో కడప విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఇడుపులపాయ వెళ్లారు. 12 గంటల 40 నిమిషాలకు వైఎస్ రాజశేఖర రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించారు. అక్కడే అభ్యర్థుల జాబితాను ఉంచి ప్రార్థనలు నిర్వహించారు. సరిగ్గా 12 గంటల 58 నిమిషాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించడం ప్రారంభించారు.

### లోక్ సభ అభ్యర్థుల జాబితా..

1. శ్రీకాకుళం – పేరాడ తిలక్
2. విజయనగరం – బెల్లాన చంద్రశేఖర్
3. విశాఖపట్నం – బొత్స ఝాన్సీ
4. అనకాపల్లి – (బీసీకి కేటాయింపు, పేరు ఇంకా ఖరారు కాలేదు)
5. అరకు – కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ
6. రాజమండ్రి – గూడూరి శ్రీనివాస రావు
7. కాకినాడ – చలమలశెట్టి సునీల్
8. అమలాపురం – రాపాక వరప్రసాద్
9. ఏలూరు – కారుమూరి సునీల్ కుమార్ యాదవ్
10. నర్సాపురం – గూడూరి ఉమాబాల
11. మచిలీపట్నం – సింహాద్రి చంద్రశేఖర్ రావు
12. విజయవాడ – కేశినేని నాని
13. గుంటూరు – కిలారు వెంకట రోశయ్య
14. నరసరావుపేట – పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్
15. బాపట్ల – నందిగామ సురేష్ బాబు
16. ఒంగోలు – చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
17. నెల్లూరు – వేణుంబాక విజయసాయి రెడ్డి
18. తిరుపతి – మద్దిల గురుమూర్తి
19. చిత్తూరు – ఎన్.రెడ్డప్ప
20. రాజంపేట – పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి
21. కడప – వైఎస్ అవినాశ్ రెడ్డి
22. కర్నూలు – బీవై రామయ్య
23. నంద్యాల – పోచ బ్రహ్మానంద రెడ్డి
24. అనంతపురం – మాలగుండ్ల శంకర నారాయణ
25. హిందూపురం – జోలదొరశి శాంత

### జిల్లాల వారీగా ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా..

### శ్రీకాకుళం

పాలకొండ – విశ్వసరాయి కళావతి
శ్రీకాకుళం – ధర్మాన ప్రసాదరావు
నరసన్నపేట – ధర్మాన కృష్ణదాస్
టెక్కలి –దువ్వాడ శ్రీనివాస్
ఆమదాలవలస – తమ్మినేని సీతారాం
పాతపట్నం – రెడ్డి శాంతి
పలాస – సీదిరి అప్పలరాజు
ఇచ్ఛాపురం –పిరియా విజయ
రాజాం – తాలె రాజేశ్
ఎచ్చెర్ల – గొర్లె కిరణ్ కుమార్

### విజయనగరం

పార్వతీపురం – అలజంగి జోగారావు
సాలూరు – పీడిక రాజన్న దొర
కురుపాం – పాముల పుష్పశ్రీ వాణి
ఎస్ కోట – కదుబండి శ్రీనివాస రావు
విజయనగరం – కోలగట్ల వీరభద్రస్వామి
నెల్లిమర్ల – బడుకొండ అప్పలనాయుడు
బొబ్బిలి – శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు
చీపురపల్లి – బొత్స సత్యనారాయణ
గజపతినగరం – బొత్స అప్పలనర్సయ్య

### విశాఖపట్నం

పెందుర్తి – అదీప్ రాజ్
యలమంచిలి – ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు)
నర్సీపట్నం – పెట్ల ఉమాశంకర్ గణేశ్
చోడవరం – ధర్మశ్రీ కరణం
మాడుగుల – బూడి ముత్యాల నాయుడు
పాయకరావుపేట(ఎస్సీ) – కంబాల జోగులు
పాడేరు(ఎస్టీ) – మత్స్యరాస విశ్వేశ్వర రాజు
అరకు లోయ(ఎస్టీ) – రేగం మత్స్యలింగం
విశాఖ ఈస్ట్ – ఎంవీవీ సత్యనారాయణ
విశాఖ వెస్ట్ – ఆడారి ఆనంద్
విశాఖ సౌత్ – వాసుపల్లి గణేశ్
విశాఖ నార్త్ – కేకే రాజు
గాజువాక – గుడివాడ అమర్‌నాథ్
భీమిలి – ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్)
అనకాపల్లి – మలసాల భరత్ కుమార్

### తూర్పుగోదావరి

మండపేట – తోట త్రిమూర్తులు
రామచంద్రాపురం – పిల్లి సూర్య ప్రకాశ్
గన్నవరం(ఎస్సీ) – విప్పర్తి వేణుగోపాల్
కొత్తపేట – చిర్ల జగ్గిరెడ్డి
అమలాపురం(ఎస్సీ) – విశ్వరూప్ పినిపే
ముమ్మిడివరం – పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
రాజోలు(ఎస్సీ) – గొల్లపల్లి సూర్యారావు
రంపచోడవరం(ఎస్టీ) – నాగులపల్లి ధనలక్ష్మి
కాకినాడ సిటీ – ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి
పెద్దాపురం – దావులూరి దొరబాబు
కాకినాడ రూరల్ – కురసాల కన్నబాబు
ప్రత్తిపాడు – వరుపుల సుబ్బారావు
పిఠాపురం – వంగా గీత
జగ్గంపేట – తోట నరసింహం
తుని – రామలింగేశ్వరరావు దాడిశెట్టి
రాజమహేంద్రవరం సిటీ – మార్గాని భరత్
రాజానగరం – జక్కంపూడి రాజా
రాజమహేంద్రవరం రూరల్ – చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ
అనపర్తి – డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

### పశ్చిమగోదావరి

దెందులూరు – కొఠారు అబ్బయ్య చౌదరి
ఏలూరు – ఆళ్ల కాళి కృష్ణ శ్రీనివాస్(నాని)
చింతలపూడి(ఎస్సీ )– కంభం విజయరాజు
ఉంగటూరు – పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు)
పోలవరం(ఎస్టీ) – తెల్లం రాజ్యలక్ష్మీ
ఉండి – పీవీఎల్ నరసింహరాజు
తణుకు – కారుమూరి వెంకటనాగేశ్వరరావు
పాలకొల్లు – గూడల శ్రీహరి గోపాల రావు
భీమవరం – గ్రంధి శ్రీనివాస్
ఆచంట – చెరుకువాడ శ్రీరంగనాథ రాజు
తాడేపల్లిగూడెం – కొట్టు సత్యనారాయణ
నరసాపురం – ముదునూరి నాగరాజు వర ప్రసాద్ రాజు
నిడదవోలు – జీఎస్ నాయుడు
కొవ్వూరు(ఎస్సీ) – తలారి వెంకట్రావు
గోపాలపురం(ఎస్సీ) – తానేటి వనిత

### కృష్ణా జిల్లా

నూజివీడు – మేకా వెంకట ప్రతాప్ అప్పారావు
కైకలూరు –దూలం నాగేశ్వరరావు
గన్నవరం – వల్లభనేని వంశీ
పెనమలూరు – జోగి రమేశ్
పెడన – ఉప్పల రమేశ్
మచిలీపట్నం – పేర్ని వెంకట సాయి కృష్ణమూర్తి (కిట్టు)
అవనిగడ్డ – సింహాద్రి రమేశ్ బాబు
పామర్రు – కైలె అనిల్ కుమార్
గుడివాడ – కొడాలి శ్రీ వేంకటేశ్వరరావు (నాని)
విజయవాడ ఈస్ట్ – దేవినేని అవినాశ్
నందిగామ – మొండితోక జగన్మోహన్ రెడ్డి
జగ్గయ్యపేట – సామినేని ఉదయభాను
విజయవాడ సెంట్రల్ – వెల్లంపల్లి శ్రీనివాస రావు
మైలవరం – సర్నాల తిరుపతి యాదవ్
విజయవాడ వెస్ట్ – షేక్ ఆసిఫ్
తిరువూరు – నల్లగట్ల స్వామిదాస్

### గుంటూరు

వేమూరు – వరికూటి అశోక్ బాబు
బాపట్ల – కోన రఘుపతి
మంగళగిరి – మురుగుడు లావణ్య
పొన్నూరు – అంబటి మురళి
తాడికొండ – మేకతోటి సుచరిత
గుంటూరు వెస్ట్ – విడదల రజినీ
తెనాలి – అన్నాబత్తుని శివకుమార్
ప్రత్తిపాడు – బాలసాని కిరణ్ కుమార్
గుంటూరు ఈస్ట్ – షేక్ నూరి ఫాతిమా
పెద్దకూరపాడు – నంబూరి శంకర్ రావు
చిలకలూరిపేట – కావేటి శివ నాగ మనోహర్ నాయుడు
సత్తెనపల్లి – అంబటి రాంబాబు
వినుకొండ – బొల్ల బ్రహ్మనాయుడు
నరసరావుపేట – గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
మాచర్ల – పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
గురజాల – కాసు మహేశ్ రెడ్డి
రేపల్లె – డాక్టర్ ఈవూరు గణేశ్

### ప్రకాశం

చీరాల – కరణం వెంకటేశ్
పర్చూరు – ఎడం బాలాజీ
సంతనూతలపాడు – మేరుగు నాగార్జున
అద్దంకి – పాణెం చిన హనిమి రెడ్డి
కందుకూరు – బుర్రా మధుసూదన్ యాదవ్
కొండేపి – ఆదిమూలపు సురేష్
ఒంగోలు – బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు)
దర్శి – డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి
మార్కాపురం – అన్నా రాంబాబు
కనిగిరి – డి. నారాయణ యాదవ్
యర్రగొండపాలెం – తాటపర్తి చంద్రశేఖర్
గిద్దలూరు – కొండూరు నాగార్జున రెడ్డి

### నెల్లూరు

కావలి – రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి
నెల్లూరు సిటీ – ఎండీ ఖలీల్ అహ్మద్
ఉదయగిరి – మేకపాటి రాజగోపాల్ రెడ్డి
కోవూరు – నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి
నెల్లూరు రూరల్ – ఆదాల ప్రభాకర్ రెడడి
ఆత్మకూరు – మేకపాటి విక్రమ్ రెడ్డి
వెంకటగిరి – నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి
గూడూరు (ఎస్సీ) – మేరిగ మురళీధర్
సర్వేపల్లి – కాకాని గోవర్ధన్ రెడ్డి
సూళ్లూరుపేట (ఎస్సీ) – సంజీవయ్య కిలివేటి

### చిత్తూరు

కుప్పం – కేఆర్‌జే భరత్
నగిరి – ఆర్కే రోజా
చంద్రగిరి – చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
చిత్తూరు – మెట్టపల్లి చంద్ర విజయానంద రెడ్డి
పూతలపట్టు – ముదిరేవుల సునీల్ కుమార్
గంగాధర్ నెల్లూరు (ఎస్సీ) – కల్లత్తూర్ కృపాలక్ష్మీ
పలమనేరు – ఎన్. వెంకటె గౌడ
పీలేరు – చింతల రామచంద్రారెడ్డి
మదనపల్లె – నిస్సార్ అహ్మద్
తంబాళపల్లె – పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి
పుంగనూరు – పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
తిరుపతి – భూమన అభినయ్ రెడ్డి
శ్రీకాళహస్తి – బియ్యపు మధుసూధన్ రెడ్డి
సత్యవేడు (ఎస్సీ) – నూకతోటి రాజేశ్

### కడప

జమ్మలమడుగు – డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి
ప్రొద్దుటూరు – రాచమల్లు శివప్రసాద్ రెడ్డి
మైదుకూరు – శెట్టిపల్లి రఘురాం రెడ్డి
కమలాపురం – పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి
బద్వేలు – డాక్టర్ దాసరి సుధ
కడప – అంజాద్ బాషా సాహెబ్ బేపరి
పులివెందుల – వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
రాజంపేట – ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి
కోడూరు – కోరుముట్ల శ్రీనివాస్
రాయచోటి – గడికోట శ్రీకాంత్ రెడ్డి

### కర్నూలు

ఆదోని – వై. సాయిప్రసాద్ రెడ్డి
కర్నూలు – ఏఎండీ ఇంతియాజ్ (రిటైర్డ్ ఐఏఎస్)
ఎమ్మిగనూరు – బుట్టా రేణుక
పత్తికొండ – కె. శ్రీదేవి
ఆలూరు – బూసినె విరూపాక్షి
మంత్రాలయం – వై. బాలనాగి రెడ్డి
కొడుమూరు (ఎస్సీ) – ఆదిమూలపు సతీష్
నంద్యాల – శిల్పా రవి (సింగారెడ్డి రవిచంద్ర కిశోర్ రెడ్డి)
ఆళ్లగడ్డ – గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి
బనగానపల్లె – కాటసాని రామిరెడ్డి
శ్రీశైలం – శిల్పా చక్రపాణి రెడ్డి
పాణ్యం – కాటసాని రామ భూపాల్ రెడ్డి
డోన్ – బుగ్గన రాజేంద్రనాథ్
నందికొట్కూరు (ఎస్సీ) – డాక్టర్ దారా సుధీర్

### అనంతపురం

తాడిపత్రి – కేతిరెడ్డి పెద్దారెడ్డి
అనంతపురం అర్బన్ – అనంత వెంకటరామిరెడ్డి
కళ్యాణదుర్గం – తలారి రంగయ్య
రాయదుర్గం – మెట్టు గోవిందరెడ్డి
సింగనమల (ఎస్సీ) – ఎం.వీరాంజనేయులు
గుంతకల్లు – యల్లారెడ్డి గారి వెంకటరామి రెడ్డి
ఉరవకొండ – వై. విశ్వేశ్వర రెడ్డి
హిందూపురం – తిప్పెగౌడ నారాయణ్ దీపిక
రాప్తాడు – తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
పెనుకొండ – కెవి ఉషా శ్రీచరణ్
ధర్మవరం – కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
మడకశిర (ఎస్సీ) – ఈర లక్కప్ప
కదిరి – బీఎస్ మక్బూల్ అహ్మద్
పుట్టపర్తి – దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

# బ్రహ్మోత్సవాలతో కలకలలాడుతున్న యాదాద్రి



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కనులవిందుగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం రాత్రి స్వామి అమ్మవార్లను వివిధ రకాల పుష్పలతో అలంకరించి వాహన సేవలపై ఆలయ తిరుమాడ వీధుల్లోఊరేగిస్తున్నారు. ఆరవరోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి సింహవాహన సేవపై శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని యోగనంద నరసింహస్వామి అలంకారంలో వజ్రవైడూర్యాలు, వివిధ రకాల పుష్పాలతో, నయనమనోహరంగా అలంకరించి వేదమంత్రాలు, వేదపారాయణ లు మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా సేవపై ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి సేవ వద్ద అర్చకులు సింహ వాహనసేవ విశిష్టత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఈవో భాస్కర్ రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి ఆలయ అధికారులు భక్తులు స్థానికులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట ఈవోగా డిప్యూటీ కలెక్టర్ భాస్కర రావు నియామకం



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట ఆలయ ఈవోగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ రావు నియామకం అయ్యారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయన యాదాద్రి ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్ల వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చే సమయంలో మిగతా మంత్రుల కంటే కాస్త తక్కువ ఎత్తున్న స్టూల్పై డిప్యూటీ సీఎంను కూర్చోబెట్టారు. దీంతో ఉపముఖ్యమంత్రికి అవమానం అంటూ పెద్ద ఎత్తున దుమారం నెలకొంది. ఇదే అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం స్పందించారు. అవమానం లాంటిది ఏమీ లేదని తానే కింద కూర్చున్నానని చెప్పుకొచ్చారు. అనంతరం సమాంతరంగా ఉండే పది పీటలను కొనుగోలు చేశారు. భాస్కరరావు యాదాద్రి రెవెన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. గతంలో భువనగిరి ఆర్డీఓగా సైతం ఆయన విధులు నిర్వహించారు.

# ఉమ్మడి పౌరస్మృతి (సిఏఏ ) రాజ్యాంగ వ్యతిరేకం

**- ఎన్నికల ముంగిట నోటిఫికేషన్ కేవలం రాజకీయ లబ్ధి కే**

**- మానవీయ కోణం లేని వింత చట్టం ఇది**

**- ఆర్టికల్ 14 ,15 ను ఉల్లంఘిస్తోంది**

**- ప్రముఖ విద్యావేత్త, మహమ్మద్ అసద్**



**ఖమ్మం(ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల ముంగిట, ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతి (సిఏఏ )అమలు చేయనున్నట్లు నోటిఫికేషన్ జారీ చేయడం కేవలం స్వార్థ రాజకీయ లబ్ధి కే, ఈ ఉమ్మడి పౌరస్మృతి చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని , ఎలాంటి మానవీయ కోణం లేని వింత చట్టం ఇదని , ఆర్టికల్ 14 ,15 నూ ఈ సి ఏ చట్టం ఉల్లంఘిస్తోందని ప్రముఖ విద్యావేత్త , న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్ పేర్కొంటున్నారు. ఉమ్మడి పౌరస్మృతి గురించి ఇంకా మాట్లాడుతూ ముస్లింలను, యూదులను, ట్రాన్స్ జెండర్ లను ,ఇతర తెగలను ఇందులో అవకాశం కల్పించకపోవడం ఆర్టికల్ 14 ,15 కల్పించిన హక్కులను ఈ చట్టం ఉల్లంఘిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన ఎన్నికల ఏజెండాలోని అంశం రామ మందిరం పూర్తయింది. ఈ ఎన్నికలలో ఎలాంటి ఎజెండా కనిపించకపోవడంతో గత ఐదు సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన ఎన్ సి ఆర్, ఎన్ పి ఆర్ సి ఏ ఏ ను ప్రస్తుత ఎంపీ ఎలక్షన్ ముంగిట తీసుకుని రావటం, గత ఉత్తర ప్రదేశ్ ఎన్నికలలో 80 బి20 శాతం మత పరమైన ఓట్ల విభజన ప్రణాళికలో భాగంగానే అన్నారు. పౌరసత్వం లింగ ,మత ,కుల ,తెగ తెగలకు అతీతంగా ఇస్తారని , సీఏఏ అందుకు విరుద్ధంగా మన ప్రజాస్వామ్య వ్యవస్థను తూ ట్లూ పొడిచే విధంగా కొందరి లబ్ధి కోసమే తయారు చేశారని మొహమ్మద్ అసద్ ఆరోపించారు. ఈ చట్టం ప్రకారమే పౌరసత్వం కల్పనకు 10 ఏళ్ల కాల పరిమితి ఐదు సంవత్సరాలకు కుదించారు. ఈ పౌరస్మృతి ద్వారా వారసత్వం పొందిన వారిలో గర్భిణీలు ఉంటే వారి కాన్పు అనంతరం పుట్టే పిల్లలకు కూడా ఈ చట్టం పౌరసత్వం కల్పిస్తుందా.? లేదా? అనేది అస్పష్టంగా ఉందన్నారు. కొన్ని వర్గాల కే పౌర సత్వం కట్టబెట్టడం అనేది మన లౌకిక విలువలకు , ప్రజాస్వామ్య వ్యవస్థకు , రాజ్యాగంకు ఇది విరుద్ధమని , పౌర సత్వం కల్పన మతం ఆధారంగా నిర్ణయించకూడదని మహమ్మద్ అసద్ స్పష్టం చేశారు. ముస్లిం సమాజం దీని పట్ల అంత భయాందోళనకు లోను కాకూడదు అన్నారు. సుప్రీంకోర్టులో ఈ చట్టం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ నేడు అకస్మాత్తుగా ఎన్నికల ముంగిట అది కూడా రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఈ ఉమ్మడి పౌరస్మృతిని తీసుకుని రావడం కేంద్రం లోని బిజెపి ఉద్దేశం స్పష్టంగానే అందరికి అర్థమవుతుంది. అన్నారు. ఈ సి ఏ ఏ ను ప్రజాస్వామికంగా వ్యతిరేకించడమే కాకుండా చట్టబద్ధంగా ఎదుర్కొంటామన్నారు.

# గోవర్ధనగిరిధారి అలంకారంలో తిరువీధుల్లో లక్ష్మీ నరసింహుడు



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు గోవర్ధనగిరిధారి అలంకారంలో తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు



యాదాద్రీశుడు. ఆలయ తిరువీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వజ్ర వైఢూర్యాల ధరించిన స్వామివారు ఆలయ తిరువీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు. ఈ సేవలో ఆలయ ఈవో , చైర్మన్ నర్సింహమూర్తితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు.

# ఎలక్షన్ టైం 2024

మార్చి 20న విడుదల చేస్తామని, ఏప్రిల్ 19న ఎన్నికలు ఉంటాయన్నారు. సిక్కింలో మార్చి 20న నోటిఫికేషన్, 19 ఏప్రిల్ న పోలింగ్ ఉంటుందన్నారు. ఒడిశాలో తొలి దశ మే 13న ఉంటుందని, మే 26న రెండో దశ ఉంటుందన్నారు.

### ఏడు దశల్లో లోక్ సభ ఎన్నికలు

ఈసారి లోక్ సభ ఎన్నికలను మొత్తం ఏడు దశల్లో నిర్వహించనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న 21 రాష్ట్రాల్లో ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 26న రెండో దశ పోలింగ్ ఉంటుందన్నారు. మూడో దశ పోలింగ్ లో మే 7న పోలింగ్ ఉంటుందన్నారు. మే 13న నాలుగో దశ పోలింగ్ ఉంటుందన్నారు. ఐదో దశ పోలింగ్ మే 20న, ఆరో దశ పోలింగ్ మే 25న నిర్వహిస్తారు. ఏడో దశ పోలింగ్ జూన్ 1 న నిర్వహించనున్నారు. జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికల కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

### జూన్ 16 కల్లా ఎన్నికల ప్రక్రియ పూర్తి

ప్రస్తుత లోక్ సభ పదవీకాలం జూన్ 16తో ముగియనుందని, కాబట్టి జూన్ 16 కల్లా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఈసారి ఎన్నికలకు 55 లక్షల ఈవీఎంలను వాడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో కోటీ 50 లక్షల మంది సిబ్బంది పాల్గొంటారన్నారు. ఈసారి కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు నమోదైనట్లు తెలిపారు.

### 97 కోట్ల ఓటర్లు, 10.5 లక్షల పోలింగ్ కేంద్రాలు

దేశవ్యాప్తంగా 10 లక్షల 50 వేల పోలింగ్ కేంద్రాల్లో ఈసారి ఎన్నికలు జరుగుతాయని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. ఈసారి మొత్తం 97 కోట్ల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారని, ఇందులో 50 కోట్ల మంది పురుషులు, 47 కోట్ల మంది మహిళలు ఉన్నారన్నారు. అలాగే 1.8 కోట్ల మంది తొలిసారి ఓటర్లు ఉన్నారన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసేలోపు వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు హక్కు కల్పించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 85 ఏళ్లు పైబడిన వారికి, 40 శాతం పైగా అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి వద్దే ఓటు హక్కు కల్పిస్తామన్నారు.

### హింసాత్మక ఘటనలపై కఠిన చర్యలు

ఈసారి ఎన్నికల్లో హింసను అరికట్టేందుకు ఈసీ కఠినంగా వ్యవహరిస్తుందని సీఈసీ తెలిపారు. ప్రతీ జిల్లాల్లో ఓ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి హింసను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో హింసపై ఫిర్యాదుల స్వీకరణకు ఐదు విధానాల్లో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నాన్ బెయిలబుల వారెంట్లు కలిగిన వారు, హిస్టరీ షీటర్లపై గట్టి నిఘా పెట్టాలని ఆదేశించామన్నారు. వీరి రాకపోకల్ని గమనించేందుకు చెక్ పోస్టుల్ని పటిష్టం చేస్తున్నామన్నారు. జిల్లా స్థాయి అధికారులు వీటిని పర్యవేక్షిస్తామన్నారు. వాలంటీర్లు, కాంట్రాక్టు ఉద్యోగుల్ని ఎన్నికల్లో వాడకూడదన్నారు.

### ధన ప్రభావంపై ఏజెన్సీల నిఘా

ఈసారి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అక్రమంగా ధన ప్రభావం చూపకుండా ఉండేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు సీఈసీ తెలిపారు. ప్రతీ రాష్ట్రంలో భారీగా చెక్ పోస్టుల ఏర్పాటుతో పాటు దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ, ఐటీ, పోలీసులను ఇందుకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. రైల్వేల్లో జీఆర్పీఎఫ్ ను కూడా మోహరిస్తామన్నారు. అలాగే ఎన్నికల్లో తప్పుడు సమాచారం వ్యాప్తిని అరికట్టేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం సోషల్ మీడియాతో పాటు అన్ని మాధ్యమాలపై నిఘా పెడుతున్నట్లు తెలిపారు. పిల్లల్ని ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంచాలన్నారు. 2100 ఎన్నికల పరిశీలకుల్ని నియమిస్తున్నట్లు సీఈసీ వెల్లడించారు.

# పాక్‌కు తిక్కకుదిరింది

ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ తీవ్రంగా స్పందించారు. భారత దేశానికి సంబంధించిన విషయాలపై పాకిస్థాన్ ప్రతినిధి బృందం సంకుచిత, తప్పుదోవ పట్టించే దృక్పథాన్ని కలిగి ఉండటం చాలా దురదృష్టకరమని చురకలు అంటించారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ స్థాయి కలిగిన లోతైన అంశాల గురించి పరిగణిస్తుంటే.. పాక్ దగ్గర నుంచి మాత్రం భిన్నమైన వైఖరి కనిపిస్తోందని మండిపడ్డారు. ఎప్పుడూ చెప్పిందే చెప్పే చెత్త రికార్డు కలిగిన పాకిస్థాన్ ప్రతినిధి బృందం ప్రపంచం పురోగమిస్తోన్న తరుణంలో స్తబ్ధుగా ఉండటం తీవ్ర విచారకరం రుచిరా కాంబోజ్ పాక్ తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. గతంలో కూడా చాలాసార్లు భారత అంతర్గత విషయాల గురించి విదేశీ గడ్డపై ప్రస్తావించి భారత్ చేతిలో చీవాట్లు పడ్డా పాక్ తీరు మాత్రం మారడం లేదు. జనవరి 22 వ తేదీన అయోధ్యలో దివ్య రామమందిరం ప్రారంభోత్సవం జరుపుకుంది. ఇక ఇటీవలె సీఏఏ విధివిధానాలపై కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసకు గురై భారత్‌కు వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి భారత పౌరసత్వం ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సీఏఏను తీసుకొచ్చింది. గతంలో కూడా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో జమ్మూ కాశ్మీర్ గురించి పాకిస్థాన్ ప్రస్తావించగా.. భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది. ఉగ్ర దాడులతో పారిన రక్తంతో పాకిస్థా చేతులు తడిసిపోయాయని భారత్ మండిపడింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు పాకిస్థాన్‌కు లేదని గట్టిగా హెచ్చరించింది.

# 10 ఏళ్లు పూర్తవుతున్నా ఏపీకి రాజధాని లేదు, పోలవరం పూర్తికాలేదు

రక్షణకు వైఎస్సార్ బిడ్డ వైఎస్ షర్మిల నడుం బిగించారని ఉక్కు సంకల్పంతో షర్మిల ఈ సభ పెట్టారని కొనియాడారు. వైఎస్సార్ సంకల్పం నిలబెట్టేవారే ఆయన వారసులు అవుతారు కానీ అందుకు విరుద్ధంగా నడుచుకునే వారు కాదంటూ ఏపీ సీఎం జగన్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు.

### వైఎస్సార్ వారసులు ఎవరంటే..

విశాఖ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'ఢిల్లీ నుంచి సుల్తానులు, జాగీర్దార్లు వచ్చినా తెలుగు గడ్డమీద ఒక్క ఇటుక పెళ్ల కూడా తీయలేరు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఏమీ చేయలేరు. వైఎస్సార్ సంకల్పాన్ని నిలబెట్టేవాళ్లే ఆయన వారసులు అవుతారు. వైఎస్సార్ ఆశయాలకు వ్యతిరేకంగా, ఆయన చిరకాల కోరికకు వ్యతిరేకంగా పనిచేసే వాళ్లు ఎన్నటికీ దివంగత నేత వారసులు కాలేరు. ఇక్కడ ప్రశ్నించే గొంతులు లేవు.

రాష్ట్ర పాలకులు ఏపీ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు. గత పాలకులు ఢిల్లీ నేతల్ని, కేంద్రంగా గట్టిగా నిలదీసి ఉంటే అన్నీ సాధించుకునే వాళ్లం. ఢిల్లీని డిమాండ్ చేసి కావాల్సింది సాధించుకునే నాయకత్వం ఇప్పుడు లేదు. మోదీని ఎదిరించే వాళ్లు, ఢిల్లీని ఢీకొట్టే వాల్లు లేకపోవడం వల్లే కేంద్రం నుంచి ఏదీ సాధించుకోలేకపోయాం. 10 ఏళ్లు పూర్తవుతున్నా ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి. ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పోలవరం కూడా పూర్తి కాలేదు. పీవీ, జైపాల్ రెడ్డి లాంటి వాళ్లు ఎన్నో సాధించి దేశ రాజకీయాలను శాసించారు. కానీ ఇప్పుడు ఢిల్లీకి వంగి వంగి నమస్కారం చేసేవాళ్లే ఉన్నారు. గతంలో కాంగ్రెస్ కు 1994లో ప్రతిపక్ష హోదా రాని సమయంలో వైఎస్సార్ చేతికి పగ్గాలు అప్పగించారు' అని గుర్తుచేశారు.

### షర్మిలను ముఖ్యమంత్రిని చేయాలి..

వైఎస్సార్ ప్రశ్నించే గొంతుకై పోరాడడంతో 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 91కి చేరారని చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రతో 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. వైఎస్సార్ చివరి కోరిక రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం, అందుకు కష్టపడుతున్న షర్మిలనే వైఎస్సార్ కు నిజమైన వారసురాలని రేవంత్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీఎం అయ్యాక జలయజ్ఞంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం, హంద్రీనీవా వంటివి ప్రారంభించారు.

హైదరాబాద్‌లో ఔటర్ రింగురోడ్డు, ఫార్మా పరిశ్రమలతో అభివృద్ధి చేశారని రేవంత్ కొనియాడారు. మణిపూర్‌లో హింస చోటు చేసుకొని బాధితులపైనే దాడులు చేస్తుంటే వైఎస్సార్‌సీపీ నాయకులు ఎందుకు ప్రశ్నించలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రాజశేఖర్‌రెడ్డి ఆఖరి వరకు మూడు రంగుల జెండా కప్పుకొన్నారని, ఇప్పుడు షర్మిల ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. షర్మిలకు మనం అండగా నిలిచి ఆమెను ముఖ్యమంత్రిని చేయాలని, ఏపీకి తాను అండగా నిలుస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు.

# బీఎస్పీకి బై బై

ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానని వివరించారు. ఎవరి ఒత్తిళ్లకు తాను తలొగ్గనని అందరితో చర్చించాకే భవిష్యత్‌పై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. "లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నాం. వాళ్లు మాకు నాగర్ కర్నూల్, హైదరాబాద్ రెండు సీట్లు కేటాయించారు. అయితే.. బీఎస్పీ కేంద్ర సమన్వయ కర్త అనుమతితోనే ఇరు వర్గాల ఆమోదంతోనే శుక్రవారం అధికారికంగా నాగర్ కర్నూల్, హైదరాబాద్ సీట్లలో పోటీ చేస్తున్నట్టు ప్రజలకు ప్రకటించాం. ఆ తర్వాత విస్తృత కార్యకర్తల సమావేశం పెట్టి విధివిధానాలు కూడా నిర్ణయించాం. ఇది తెలుసుకుని అది నచ్చని బీజేపీ పార్టీ, బీఎస్పీ పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చింది. బీఎస్పీ, బీఆర్ఎస్ పార్టీల పొత్తును రద్దు చేసుకోవాలని ఆ విషయం ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలని నాకు ఆదేశాలు వచ్చాయి. నాకు అది ఇష్టం లేదు. ఒక్క సారి మాట ఇస్తే తప్పం, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పొత్తు ధర్మం ప్రకారం నడవాల్సిందే. కానీ ఆ పొత్తును రద్దు చేసుకోవాలని ఆదేశాలు వచ్చాయి. కానీ 26 ఏళ్ల సర్వీసులోనూ రాజీ పడలేదు బీఎస్పీ అధ్యక్షునిగా కూడా పార్టీ భావాజాలాని గ్రామాల్లోకి తీసుకెళ్తున్నా. అలాంటిది ఒక పార్టీ అధ్యక్షుడిగా ఇచ్చిన మాటను రద్దు చేసుకోవాలని బీజేపీ పార్టీ చేస్తున్న కుటిల ప్రయత్నాలకు తలొగ్గితే దేశవ్యాప్తంగా ఉన్న బహుజనులకు అన్యాయం చేసినవాన్నవుతా. అందుకే నేను బీఎస్పీకి రాజీనామా చేశా నా నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు స్వాగతించాలి." అంటూ తెర వెనుక జరిగిన అసలు విషయాన్ని ఆర్ఎస్పీ బయటపెట్టారు.

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భావోద్వేగ పోస్టు

**"ప్రియమైన బహుజనులారా..**

నేను ఈ మెసేజ్‌ని టైప్ చేయలేకపోతున్నాను, అయితే ఇప్పుడు కొత్త మార్గంలో వెళ్లే సమయం ఆసన్నమైనందున నేను ఈ నిర్ణయం తప్పక తీసుకోవాల్సి వస్తోంది. దయచేసి ఈ పోస్ట్ పెడుతున్నందుకు నన్ను క్షమించండి. నాకు వేరే మార్గం లేదు. బరువెక్కిన హృదయంతో బహుజన్ సమాజ్ పార్టీని వీడాలని నిర్ణయించుకున్నాను. నా నాయకత్వంలో తెలంగాణలో ఇటీవలి నిర్ణయాల వల్ల బీఎస్పీ పార్టీ ఇమేజ్ దెబ్బతినడం నాకు ఇష్టం లేదు. అదే సమయంలో నేను కొన్ని ప్రధాన సూత్రాలు, వ్యక్తిగత పాత్రపై రాజీ పడకూడదనుకుంటున్నాను. స్వేరోగా నేను ఎవరినీ నిందించను, నన్ను నమ్మిన వారిని కూడా మోసం చేయకూడదు. పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడిదుడుకులొచ్చినా ముందుకు సాగాల్సిందే. కష్టసుఖాలు పంచుకోవాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. నిన్న బీయస్పీ, బీఆరెస్ పొత్తు వార్త భయటికి వచ్చిన వెంటనే బీజేపీ ఈ చారిత్రాత్మక పొత్తును భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు (కవిత అరెస్టుతో సహా) చేస్తుంది. బీజేపీ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ఈ ప్రస్థానాన్ని ఆపలేను. తెలంగాణలో భవిష్యత్తు కార్యాచరణను బహుజన సమాజ్ పార్టీ నిర్ణయించుకోవాల్సింది. అత్యంత గౌరవనీయులైన మాయావతికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నా. నన్ను విశ్వసించినందుకు, నన్ను నడిపించినందుకు. మీరు ఎప్పుడు నాకు హీరోనే, మాన్యవర్ కాన్షీరామ్ స్థాపించిన సామాజిక న్యాయం కోసం ఈ మిషన్‌ను నా జీవితాంతం నా మనస్సులో ఎల్లప్పుడూ ఉంచుకుంటాను. బహుజన రాజకీయ ప్రపంచంలో ఈ చిన్న ప్రయాణంలో నన్ను చేయిపట్టి నడిపించినందుకు రాజ్యసభ ఎంపీ రామ్‌జీ గౌతమ్ జీకి ధన్యవాదాలు. నాపై విశ్వాసం ఉంచినందుకు ఈ దేశంలోని బహుజనులందరికీ నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. పవిత్రమైన రాజ్యాంగ విలువలు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని కాపాడటంలో 'ఎలాంటి ఒత్తిళ్లకు' తలొగ్గబోనని, బహుజనులను నీతిమంతులుగా, స్వావలంబనతో, ముందుకు చూసేవారిగా మార్చేందుకు అవిశ్రాంతంగా కృషిచేస్తానని మీ అందరికీ నేను హామీ ఇస్తున్నాను. నిర్భంగా నా మార్గంలో పయనిస్తాను. ఇది నా జీవితకాల మిషన్. నాకు అండగా నిలిచినందుకు తెలంగాణ మరియు భారతదేశ ప్రజలకు ధన్యవాదాలు. మళ్లీ చెబుతున్నా.. చివరి వరకు బహుజన వాదాన్ని నా గుండెలో పదిలంగా దాచుకుంటా." అంటూ సుదీర్ఘమైన భావోద్వేగ పోస్టును ఆర్ఎస్పీ పోస్ట్ చేశారు. అయితే శుక్రవారం కేసీఆర్ కూతురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయటంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందిచటం దుమారం రేపింది. కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగంగానే కవితను అరెస్టు చేశారంటూ ఆర్ఎస్పీ ట్వీట్ చేయటంపై నెటిజన్ల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు తలెత్తిన విషయం తెలిసిందే.

### తెలంగాణ ప్రజల కలలను బీఆర్ఎస్, కాంగ్రెస్ ధ్వంసం చేశాయి

మెజారిటీ స్థానాలు గెలిపించాలి.' అని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసింది బీజేపీయేనని ప్రధాని మోదీ అన్నారు. 'బీజేపీని గెలిపిస్తే ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం రాత్రి, పగలూ పని చేస్తాను. మా పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపిస్తే కాంగ్రెస్ ఆటలు ఇక సాగవు. కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసింది. బీజేపీకి పూర్తి మెజార్టీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు వచ్చింది. నేను నిరంతరం ప్రజల కోసమే పని చేస్తున్నా. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయ నిర్మాణం వంటివి కొన్ని ఉదాహరణలు.' అని పేర్కొన్నారు.

### ప్రజలు తీర్పు ఇచ్చేశారు

ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే దేశ ప్రజలు తీర్పు ఇచ్చేశారని మూడోసారి ప్రధాని మోదీయేనని నిర్ణయించారని అన్నారు. 'మల్కాజిగిరిలో శుక్రవారం జన ప్రవాహాన్ని చూశాను. యువకులు, మహిళలు, వృద్ధులు ఇలా చాలా మంది రోడ్లపై నిల్చుని బీజేపీకి మద్దతు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పై ప్రజల వ్యతిరేకతను చూశాను. మళ్లీ బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. గత పదేళ్లలో కేంద్ర పథకాలు తెలంగాణ ప్రజలకు చేరకుండా అవినీతి, అబద్ధాల బీఆర్ఎస్, కాంగ్రెస్ అడ్డుకున్నాయి. కాంగ్రెస్ వారు గిరిజన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఓడించాలని చూశారు. తెలంగాణలో ఎస్సీ వర్గానికి చెందిన ప్రస్తుత డిప్యూటీ సీఎంను కింద కూర్చోబెట్టి అవమానించారు. ఇక్కడ ఎక్కువ మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే తెలంగాణ ప్రజల ఆకాంక్ష నాకు ఢిల్లీలో తెలుస్తుంది. ఈసారి బీజేపీకి రెండంకెల ఎంపీ సీట్లివ్వండి.' అని మోదీ పిలుపునిచ్చారు.

# ఎన్నికల షెడ్యూల్ వచ్చింది

నిర్భయంగా ప్రజాగళం వినిపించే రోజు వచ్చిందన్నారు. నవశకం వైపు ప్రయాణంలో తొలి అడుగుకు స్వాగతం పలుకుదాం ఇక రాష్ట్రానికి అన్నీ మంచి రోజులే అని చంద్రబాబు పేర్కొన్నారు. విజయవాడ లబ్బీపేటలోని ఎస్.ఎస్.కన్వెన్షన్ హాలులో టీడీపీ లీగస్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సార్వత్రిక ఎన్నికల సమ్మిట్ లో చంద్రబాబు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జూనియర్ న్యాయవాదులకు న్యాయమిత్ర పేరుతో నెలకు రూ.7 వేలు గౌరవ వేతనం ఇస్తామన్నారు. లా నేస్తం పేరుతో సీఎం జగన్ కేవలం 2,670 మందికే గౌరవ వేతనం ఇచ్చారని, తమ ప్రభుత్వంలో 3,500 మంది వరకు పెంచిన వేతనం ఇస్తామని భరోసా ఇచ్చారు. లాయర్లకు కార్పస్ ఫండ్ కింద రూ.100 కోట్లు కేటాయిస్తామన్నారు. 'ఏపీలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులతో లీగల్ సెల్ వర్క్ షాప్ లు పెట్టుకోవాల్సి వస్తోంది. నా నామినేషన్ ను కార్యకర్తలు, న్యాయవాదులే వేసేవారు. కేవలం డిక్లరేషన్ పత్రంపైనే నేను సంతకం చేసేవాడిని. కానీ నేడు నాపై ఎన్నికేసులు ఎన్నాయో ముందుగానే డీజీపీని, అధికారులను లేఖల ద్వారా అడిగే పరిస్థితులున్నాయి. మనం అడగకపోతే ఎప్పుడు దొంగ కేసులు పెట్టారో తెలియదు. నామినేషన్ వేయాలనుకునే ప్రతి అభ్యర్థి తనపై ఎన్ని కేసులు ఎన్నాయో చెప్పండి అని అడుక్కునే పరిస్థితి. శాసన, కార్యనిర్వహక, మీడియా గాడి తప్పితే మళ్లీ గాడిలో పెట్టేది న్యాయ వ్యవస్థే. న్యాయ వ్యవస్థ లేకుండా మనం ఇక్కడ ఉండేవాళ్లం కాదు. నాతో పాటు మా లాయర్లు కూడా నిద్రలేని రాత్రులు గడిపారు. ప్రతి శుక్రవారం రాష్ట్రంలో ప్రొక్లెయిన్లు వస్తాయి. ఇల్లీగల్ కస్టడీకి కూడా తీసుకున్నారు' అని చంద్రబాబు తెలిపారు.

### కేంద్రం, రాష్ట్రంలో వచ్చేది ఎన్డీయే ప్రభుత్వాలే

'లాయర్లపై దాడులు జరగడం గతంలో చూడలేదు. కానీ ఇప్పుడు చూశాను. వారే కోర్టుకు వెళ్లి దాడులు జరుగుతున్నాయని చెప్పుకునే పరిస్థితి. నామినేషన్లు వేయడానికి కూడా వీల్లేని పరిస్థితిని స్థానిక సంస్థల ఎన్నికల నుంచి చూస్తున్నాం. బెదిరింపులు, భయపెట్టడాలు, నామినేషన్ వేయడానికి అవసరమైన సర్టిఫికేట్లు కూడా ఇవ్వనీయరు. అన్నీ దాటుకుని నామినేషన్ వేస్తే స్క్రూటినీలో తొలగిస్తారు. దాన్ని దాటుకుని వెళ్తే ఫలితాలు వారికి అనుకూలంగా వేసుకుని గెలిచిన వాళ్లను ఓడగొడతారు. రక్షణ కోసం కేంద్ర సాయాన్ని కోరే పరిస్థితి ఏర్పడింది. తిరుపతి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లు ఇష్టానుసారంగా వేసుకున్నారు. ఆదివారం ప్రధానితో ప్రజాగళం సభను చిలకలూరిపేటలో నిర్వహిస్తున్నాం. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు రాబోతున్నాయి. ఈ రోజు వరకు ఒక ఎత్తు ఇప్పటి నుంచి ఒక ఎత్తు. రోడ్ల పైకి వచ్చిన వాళ్లకు పథకాలు కట్ చేయడం కాదు. ప్రజలే జగన్ కు ఇక పవర్ కట్ చేస్తారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి వెళున్నాయి. కేంద్రంలో 400 లోక్ సభ సీట్లు పైచిలుకుతో కేంద్రంలో ఎన్డీయే, రాష్ట్రంలో ఎప్పుడూ లేని మెజారిటీతో గెలువబోన్నాం. దేశం 2047 విజన్ తో దూసుకుపోతుంటే రాష్ట్రాన్ని రాతియుగం వైపు తీసుకెళ్తున్నారు. రాష్ట్రాన్ని కాపాడటం మా మూడు పార్టీల బాధ్యతే కాదు.. ప్రతి ఒక్కరి బాధ్యత. ఐదేళ్లు ఒక ఎత్తు రాబోయే 57 రోజులు ఎక ఎత్తు. రాజకీయాలు, మతం, ప్రాంతం కాదు పిల్లల భవిష్యత్ బాగుండాలంటే దుర్మార్గ పాలనను అంతం చేయాలి. లాయర్లకు కూడా ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు. లాయర్లకు కూడా స్వయర్ణయుగం చూపించే పాలన తీసుకొస్తాం. మెడికల్ క్లెయిమ్, బీమాకు ప్రీమియం కట్టాలి రూ.5 లక్షల దాకా మెడికల్ క్లెయిమ్, రూ.15 లక్షల ప్రమాద బీమాకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించే బాధ్యత తీసుకుంటాం. న్యాయం కోసం పోరాడే మీకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కూడా ప్రయత్నిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఎందుకు తెచ్చారో నాకు అర్థం కావడం లేదు. ఎన్నికల కోడ్ వచ్చింది కాలర్ ఎగరేసుకుని ఇక బయటకు రండి. రాష్ట్రంలో ఇక ప్రకంపనలే కనబడతాయి. రాష్ట్రాన్ని కాపాడటానికి అడ్వకేట్ లు కూడా బాధ్యత తీసుకోవాలి.' అని చంద్రబాబు అన్నారు.

# జగన్ ఎందుకు పోరాడలేదు

చేసేందుకు జగన్ సిద్దమయ్యారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు జగన్ సిద్దమయ్యారు. ఒక ఊరి అభ్యర్థులను మరో ఊరికి మార్చడం ఎప్పుడూ చూడలేదు. అభ్యర్థులను బదిలీ చేయడం వైసీపీలోనే చూస్తున్నాం' అని షర్మిల తెలిపారు.

సంపూర్ణ మద్యనిషేధం అని జగన్ అన్నారని, ఇది ఎక్కడైనా జరిగిందా? అని షర్మిల ప్రశ్నించారు. మన రాష్ట్రంలో ప్రభుత్వమే మద్యం అమ్ముతుందని, పదేళ్లుగా రాష్ట్రాన్ని ఏ నాయకుడూ పట్టించుకోలేదని అన్నారు. ఏపీకి పదేళ్లపాటు హోదా ఇస్తమని మోదీ మోసం చేశారని, ప్రత్యేక హోదా డిమాండ్‌తో గతంలో జగన్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా గురించి మోదీని ఏనాడైనా జగన్ గట్టిగా ఏనాడైనా అడిగారా? అని షర్మిల ప్రశ్నించారు. చిన్నాన్నను చంపినవారిని రక్షించాలని అడిగేందుకే ఢిల్లీ వెళ్తున్నారని, ప్రత్యేక హోదా రావాలంటే ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మొదటి సంతకం ప్రత్యేక హోదాపై చేస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ఒప్పుకోదని షర్మిల వ్యాఖ్యానించారు. 'మా ప్రాణాలు అడ్డువేసైనా సరే స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా పోయింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రియల్ ఎస్టేట్‌గా మార్చాలని చూస్తున్నారు. విశాఖ ఉక్కు కోసం ఎంతోమంది ఉద్యమించారు. విశాఖ ఉక్కు కోసం వైఎస్సార్ ఎంతో కృషి చేశారు. విశాఖ ఉక్కును దాచుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలు. నష్టాలు ఉన్నాయని చెబుతూ దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు. సిద్ధం అంటూ జగన్ బయలుదేరారు. అసలు సిద్ధం దేనికి? ఏపీకి రాజధాని అంటే చెప్పలేని పరిస్థితి. పదేళ్లు గడుస్తున్నా పోలవరం పూర్తి కాలేదు. విశాఖ ఉక్కును ఒక్క ఇంచు కూడా కదిలించలేరు' అని షర్మిల తెలిపారు. కాగా షర్మిల ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏపీ విభజన హామీలపై పోరాడుతున్నారు.

# కస్టడీకి కవిత

రౌస్ ఎవెన్యూ సెషన్స్ కోర్టులో హాజరు పర్చారు. అయితే ఈ కేసులో కవిత నుంచి పూర్తి సమాచారం రాబట్టేందుకు కవితను 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని న్యాయమూర్తిని ఈడీ కోరింది. అయితే ఇటు ఈడీ తరపు వాదనలు, కవిత తరపు లాయర్ వాదనలు విన్న న్యాయస్థానం కవితకు 23వ తేదీ వరకు 7 రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. మళ్లీ 23న మధ్యాహ్నం 12 గంటలకు మళ్లీ కోర్టులో హాజరుపర్చాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ ఏడు రోజుల పాటు ఈడీ హెడ్ క్వార్టర్స్‌లోనే కవితను ఉంచి విచారణ చేయనున్నారు అధికారులు. ఈ కేసులో కీలక వ్యక్తులుగా భావిస్తున్న వారిని కవిత ఎదురుగా కూర్చోబెట్టి విచారణ చేయనున్నారు. ఈ క్రమంలో కవితకు బుక్స్, స్టేషనరీతో పాటు ఆమె కళ్లద్దాలు అందించాలని ఈడీ అధికారులకు కోర్టు సూచించింది. ఆమె కోరుకునే బంధువులు, లాయర్లను కలిసి మాట్లాడేందుకు అనుమతించాలని ఆదేశించింది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే కవితను విచారించాలని విచారణ మొత్తాన్ని వీడియో రికార్డ్ చేయాలని ఆదేశించింది. న్యాయవాదిని కలిసేందుకు కూడా కవితను అనుమతించాలని చెప్పింది. మరోవైపు అరెస్ట్ సమయంలో, కోర్టులో ప్రవేశపెట్టే సమయంలో కవితకు హైబీపీ ఉండటంతో ఆమెకు ఎప్పటికప్పుడూ మెడికల్ ఎగ్జామినేషన్ చేయాలని సూచించారు. ప్రతిరోజు మెడికల్ టెస్టులు చేయాలని చెప్పారు. ఇక రోజూ సాయంత్రం 6 నుంచి 7 మధ్యలో ఆమె భర్త అనిల్‌తో పాటు కేటీఆర్, హరీష్ రావు, శరత్, శ్రీధర్, ప్రణీత్‌ను కలిసేందుకు అనుమతివ్వాలని ఈడీ అధికారులకు కోర్టు ఆదేశాలిచ్చింది. వీటితో పాటు ఆమె దుస్తులు, భోజనం ఇంటి నుంచి పంపించేలా అనుమతించింది న్యాయస్థానం.

# ఖమ్మంలో బీఆర్ఎస్ నిరసన

**ఖమ్మం** జాగృతి వ్యవస్థాపకురాలు కవిత అరెస్ట్ ను ఖండిస్తూ ఖమ్మం జిల్లాలో పార్టీ శ్రేణులు నిరసన తెలియజేశాయి. తెలంగాణ ఉద్యమంలో మహిళలను చైతన్యం చేసి బతుకమ్మ పేరుతో మహిళల ఐక్యతకు కృషి చేసినమహిళా నాయకురాలు అయిన కవితను కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా ఎన్నికలలో లబ్ధి పొందాలి అనే లక్ష్యంతో ఈ అక్రమ కేసుల్లో అరెస్ట్ చేశారన్నారు. అరెస్టులకు,కేసులకు ఉద్యమ నాయకులు భయపడరనిరాబోయే ఎన్నికలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మోడీ పెద్ద కేడీ అని బీజేపీ,కాంగ్రెస్ రెండు అక్రమ కేసులతో ఃఖీూ పార్టీని అనచలని చూస్తున్నారు .అధి సాధ్యమయ్యే పని కాదు అని నేతలుఅన్నారు.

# తోటలో అగ్ని ప్రమాదం

**పుంగనూరు** చిత్తూరు జిల్లా పుంగనూరు మండలంలో అగ్నిప్రమాదం సంభవించింది. పుంగునూరు మండలం బైనపల్లి వద్ద నీలగిరి తోటలో మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొన్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ధూమపానం సేవించి నిర్లక్ష్యంగా ఆర్పకుండా పడవేయడంతో అగ్ని ప్రమాదం సంభవించి ఉంటుందని ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు.

# ఆరు గ్యారెంటీ పథకాలను అమలు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**– పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి** మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 23 కళ్యాణ లక్ష్మి, 17 షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. 40 మంది లబ్ధిదారులకు 40 లక్షల 4వేల 640 రూపాయలవిలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంతో పాటు, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారాడబ్బుతో సహా తులం బంగారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని, ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావు లేదని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ ఇవ్వడంజరుగుతుందని తెలిపారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని భద్రాద్రి రామయ్య సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లుఇవ్వనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు రానున్నాయని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ప్రాధాన్యత క్రమంగా ఇల్లు కేటాయించడం జరుగుతుందని,ఇండ్ల కోసం ఎవరికీ డబ్బు ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, తాసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కు చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**– అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**జయశంకర్ భూపాలపల్లి :** వినియోగదారులు వినియోగదారుల హక్కు చట్టాలపై అవగాహన కలిగివుండాలి జయశంకర్ భూపాల అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు అన్నారుశనీవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచవినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా " వినియోగదారుల కొరకు న్యాయమైన మరియు బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు " అనే థీమ్ పై జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఅవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినియోగదారులు అనేక విషయాలలో వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహనలేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య ఉత్పన్నమైన సమయంలో ఎవరిని సంప్రదించాలో తెలియక అయోమయానికి గురవుతున్నారని అన్నారు. వినియోగదారులు వస్తువులు క్రయవిక్రయాలు చేసేసమయంలో ఇబ్బందులు తలెత్తినా మోసాలకు గురైనా జిల్లా వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల కోసం నాణ్యమైన వస్తువుల క్రయక్రయాలకు సంబంధించివినియోగదారుల ఫోరం పనిచేస్తుందన్నారు. సామాన్య ప్రజలకు వినియోగదారుల ఫోరంకు సంబంధించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 15వ తేదీన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్నినిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఎల్ డి ఎం తిరుపతి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా ఓసేయ్ అరుంధతి నిర్మాణం




వెన్నెల కిషోర్, కమల్ కామరాజు, మోనికా చౌహాన్ ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం 'ఓసేయ్ అరుంధతి' విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో గూడూరు ప్రణయ్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఈ విషయం తెలుపుతూ ఓ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత గూడూరు ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ.. కమల్ కామరాజు, వెన్నెల కిషోర్, మోనికలతో ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్‌గా 'ఓసేయ్ అరుంధతి' సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇల్లాలు అరుంధతి.. తన పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుంది. ఓసారి సత్యనారాయణ స్వామి వ్రతం చేయాలని అనుకుంటుంది. అయితే అనుకోకుండా అరుంధతికి ఓ సమస్య వస్తుంది. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకుంటూ ఇంటి పరువును ఎలా కాపాడుకుంటుందనేదే 'ఓసేయ్ అరుంధతి' సినిమా. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ ప్రధానంగా సాగే చిత్రమిది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.

# రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు



వారం వారం టీవీ ఛానల్‌లో 'జబర్దస్త్' షోతో ఎందరినో అభిమానులను సంపాదిస్తున్న రష్మి గౌతమ్ సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుకుగా ఉంటుంది. ఒక పక్క యాంకరింగ్ చేస్తూనే, మరో పక్క సినిమాల్లోనూ నటిస్తూ ఉంటుంది రష్మి. తన సామాజిక మాధ్యమంలో ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను పెడుతూ కనువిందు చేస్తూ ఉంటుంది. ఆమెకి స్టైల్ గా ఎలా ఉండాలో బాగా తెలుసనీ, అలాగే ఎటువంటి అవుట్ ఫిట్స్ వేసుకుంటే ఆమె బాగుంటుందో ఆమె అభిమానులు ఆమె ఫోటోలపై వ్యాఖ్యానాలు కూడా పెడుతూ వుంటారు. ఇన్‌స్టాగ్రామ్ లో రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు వున్నారంటే ఆమె ఎంత పాపులర్ సెలబ్రెటీనో అర్థం చేసుకోవచ్చు. తన సామాజిక మాధ్యమం ద్వారా పెంపుడు జంతువులకు సపోర్టివ్ గా ఎక్కువగా మాట్లాడుతూ వాటిగురించి ఎంతో తపన పడుతూ ఉంటుంది రష్మి. అలాగే సామాజిక మాధ్యమాల్లో తన గురించి ఎవరైనా ఏమైనా మాట్లాడినా కూడా వెంటనే వాళ్ళకి తగు రీతిలో సమాధానం ఇస్తూ ఉంటుంది. సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు, సమస్యలపై కూడా సామాజిక మాధ్యమంలో తనదైన రీతిలో గళం విప్పుతుంది.. రష్మి గౌతమ్ ఇప్పుడు కాదు సుమారు రెండు దశాబ్దాల క్రితమే సినిమాల్లోకి ఆరంగేట్రం చేసింది. ఉదయ్ కిరణ్ కథానాయకుడిగా నటించిన 'హోలీ' (2002) అనే సినిమా ద్వారా సినిమా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత వరసగా చాలా సినిమాలు చేసినా 2015లో వచ్చిన 'గుంటూరు టాకీస్' రష్మికి చాలా మంచి పేరు తీసుకొచ్చింది. సినిమాలోనే కాకుండా టీవీ లో కూడా చాలా షోస్ కి యాంకరింగ్ చేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది రష్మి. ఇప్పుడు 'జబర్దస్త్' షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోంది, అలాగే 'ఢీ' అనే షో కి కూడా వ్యాఖ్యాతగా చేస్తూ ఎంతోమంది అభిమానుల ప్రేమలను గెలుచుకుంటోంది రష్మి.

# పవన్ ఓజి కొత్త పోస్టర్ విడుదల




టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా మూవీ షూటింగ్ కొన్ని రోజులు వాయిదా పడింది. అయితే ఈ సినిమా నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా అభిమానులను అలరించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి సంగీత దర్శకుడు తమన్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో కత్తి పట్టుకుని ప్రత్యర్థులను తెగనరుకుతున్నట్లు పవన్ కనిపిస్తున్నాడు. ఇందులో పవన్ లుక్ చాలా పవర్ ఫుల్‌గా ఉంది. ఇక యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుంది. అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలకపాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ ప్రతినాయకుడిగా కనిపించ నున్నాడు. మరోవైపు, పవన్.. క్రిష్ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు', హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రాల్లో నటిస్తున్నారు.

# ఓం భీమ్ బుష్ ట్రైలర్ విడుదల




హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ హీరోలుగా.. 'హుషారు' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'ఓం భీమ్ బుష్'. వి సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ సినిమాని నిర్మిస్తుండగా, యువి క్రియేషన్స్ సమర్పిస్తుంది. టీజర్, ఫస్ట్ సింగిల్‌తో పాజిటివ్ ఇంప్రెషన్‌ని క్రియేట్ చేసిన ఈ సినిమా నుంచి తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది.

## విడుదలకు సిద్ధం అవుతున్న ఫ్యామిలీస్టార్




రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశు రాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్లు విజయ్ దేవరకొండ తాజాగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. దీనితో పాటు ఒక షార్ట్ వీడియో కూడా పంచుకున్నాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది.

# కల్కితో తెలుగులోకి దీపిక ఎంట్రీ

టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోన్న బాలీవుడ్ భామల్లో దీపికా పదుకొణె ఒకరు. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఏడీ'లో ఆమె హీరోయిన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. వాస్తవానికి దీపికా కొన్నాళ్ల క్రితమే ఇక్కడి వారిని అలరించాల్సి ఉంది. కానీ, వీలుపడలేదు. ఆ ఎ÷–లాష్‌బ్యాక్ ఏంటంటే.. 'ప్రేమించుకుందాం రా', 'బావగారూ బాగున్నారా', 'టక్కరి దొంగ', 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' తదితర చిత్రాలతో మెప్పించిన దర్శకుడు జయంత్ సి. పరాన్జీ. రణ్‌దీప్, మృదుల జంటగా ఆయన 'లవ్ 4 ఎవర్' చిత్రాన్ని రూపొందించారు. అందులోని ప్రత్యేక గీతంలో దీపికా నటించారు. కారణం తెలియదుగానీ ఆ సినిమా విడుదల కాలేదు. తెలుగు ప్రేక్షకులకు 'హాయ్' చెప్పే అవకాశాన్ని అప్పుడు మిస్సైన ఆమె ఇప్పుడు సిద్ధంగా ఉన్నారు.

'కల్కి 2898ఏడీ' చిత్రం మే 9న విడుదల కానుంది. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాను కూడా ఈ ప్రాజెక్టులో భాగమైనట్లు రాజేంద్ర ప్రసాద్ ఓ ఈవెంట్‌లో తెలిపారు. మహాభారతంతో మొదలై క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రకటించి సినీ ప్రియుల్లో అంచనాలు రెట్టింపు చేశారు డైరెక్టర్. కన్నడ చిత్రం 'ఐశ్వర్య'తో తెరంగేట్రం చేసిన దీపికా 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. 'కాక్‌టైల్', 'రేస్ 2', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'బాజీరావ్ మస్తానీ', 'పఠాన్' వంటి చిత్రాల్లో వైవిధ్య పాత్రలు పోషించి మెప్పించారు. 'బిల్లూ', 'దమ్ మారో దమ్', 'బాంబే టాకీస్', 'రాబ్తా', 'సర్కస్' సినిమాల్లోని స్పెషల్ సాంగ్స్‌లో నటించి అలరించారు. 'కల్కి'తోపాటు 'సింగం అగైన్'తో బిజీగా ఉన్నారామె. సింగం ఫ్రాంఛైజీలో తెరకెక్కుతున్న మూడో సినిమా ఇది. అజయ్ దేవ్‌గణ్ హీరో. వ్యక్తిగతంగా దీపికా అభిమానులకు కొన్ని రోజుల క్రితం శుభవార్త చెప్పారు. తాను తల్లికాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు.



# కవితే 'కింగ్ పిన్'

## కర్త, కర్మ, క్రియ మొత్తం ఆమెనే

**- ఈడీ రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే విషయాలు - అందరిని డీల్ చేసింది కవితనే - ప్రధాన కుట్రదారు, లబ్ధిదారు ఆమే.?**

**హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ అధికారులు దూకుడు పెంచారు. రెండేళ్లకు పైగా సాగదీస్తున్న ఈ కేసు దర్యాప్తులో వేగం పెంచారు. మహిళ అని కూడా చూడకుండా రాత్రి వరకు విచారణ చేస్తున్నారన్న కారణంతో సుప్రీం కోర్టులో పిటిషన్ వేసి సుమారు 16 నెలలుగా ఈడీ విచారణకు హాజరుకాకుండా కాలయాపన చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎట్టకేలకు ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత నుంచి కీలక విషయాలు రాబట్టేందుకు కవితను 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేశారు. అయితే ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం కవితకు 7 రోజుల రిమాండ్ విధించింది. అయితే కవితను కోర్టులో ప్రవేశ పెట్టిన సమయంలో ఈడీ అధికారులు కవిత రిమాండ్ రిపోర్టును న్యాయస్థానానికి సమర్పించగా అందులో సంచలన విషయాలను వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితనే కింగ్ పిన్ అని ఆమెనే ప్రధాన కుట్ర దారు అని రిమాండ్ రిపోర్టులో ఈడీ అధికారులు పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ ప్రధాన లబ్ధిదారు కూడా కవితే అని తేల్చారు. సౌత్ లాబీ పేరుతో ఈ స్కాంలో కవిత కీలకంగా వ్యవహరించినట్టు ఈడీ పేర్కొంది. అయితే మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ, శరత్‌తో కలిసి కవిత ఈ కుట్ర పన్నారని రిపోర్టులో పేర్కొన్నారు.

అయితే లిక్కర్ పాలసీని తమకు అనుకూలంగా మార్చునేందుకు ఆమ్ ఆద్మీ పార్టీకి 100 కోట్ల రూపాయల ముడుపులు ముట్ట చెప్పారని ఈడీ ఆరోపిస్తోంది. ఇందులో భాగంగా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఇతర మంత్రులను కలిసి కవితనే మొత్తం డీల్ సెట్ చేసినట్టుగా రిపోర్టులో పేర్కొన్నారు. మధ్యవర్తుల ద్వారా సౌత్ గ్రూపు వందల కోట్ల రూపాయల కిక్ బ్యాగ్స్ ముట్ట చెప్పిందని ఈడీ అధికారులు తెలిపారు. దీనికి ప్రతిఫలంగా కవితకు ఇండో స్పిరిట్, పెర్నాడు రికార్డు స్థాయిలో పార్ట్‌నర్ షిప్ పొందారని ఆరోపించారు. 2021-22 లిక్కర్ పాలసీ ద్వారా అక్రమ సొమ్ము ఆర్జించారని ఈడీ అధికారులు వాదిస్తున్నారు. హెూల్సేల్ మార్జిన్ 12 శాతానికి పెంచారని ఇందులో ఆరు శాతం కమీషన్ డబ్బు ముడుపుల రూపంలో ఆప్‌కు అందజేసినట్టుగా రిపోర్టులో ఆరోపించారు. ఆప్ పార్టీ నేతలకు వంద కోట్ల రూపాయల లంచాలు కూడా ఇచ్చారని అధికారులు చెప్తున్నారు. ఇక మాగుంట రాఘవ 25 కోట్ల రూపాయల ముడుపులను అభిషేక్ బోయినపల్లి, బుచ్చిబాబు ద్వారా ఇచ్చినట్టుగా అధికారులు చెప్తున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ తమకు అనుకూలంగా మలిచేందుకు 100 కోట్ల రూపాయలు ఇవ్వాలని కవిత కోరారని శరత్ తన వాంగ్మూలంలో వెల్లడించారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ తరపున విజయ నాయర్ ఉన్నారని, తన టీంలో అరుణ్ రామచంద్ర పిళ్లై, అభిషేక్ బోయినపల్లి, బుచ్చిబాబు ఉన్నారని కవిత వెల్లడించినట్టు రిపోర్టులో పేర్కొన్నారు. కాగా ఇప్పుడు ఈ రిమాండ్ రిపోర్టు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అయితే ఇది నిజంగానే ఈడీ ఇచ్చిన రిమాండ్ రిపోర్టా లేదా సోషల్ మీడియా సృష్టా అన్నది తెలియాల్సి ఉంది.



# వందరోజుల్లో ప్రజా సంక్షేమం లక్ష్యంగా సాగాం

**ఇందిరమ్మ రాజ్యంతో పేదలకు న్యాయం: పొంగులేటి**



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాబోతోందని, మళ్లీ కాంగ్రెస్‌దే విజయమని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కూసుమంచిలో సీసీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వేసవికాలంలోనే శంకుస్థాపన చేసిన రోడ్లు పూర్తి చేయాలన్నారు. అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని.. గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని విమర్శించారు.

ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తామని చెప్పారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. డ్రామా రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో లాభం పొందాలని కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం... మొన్నటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం డ్రామాలడుతున్నాయని ఆరోపించారు. మీ అందరి దీవెనలు ఈ ప్రభుత్వనికి ఉండాలని... ఎన్ని కుయుక్తులు పన్నినా మీ కోరికలు నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ముగిసిన బండి సంజయ్ యాత్ర



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్):** బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రజాహిత యాత్ర ముగిసింది. కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని 44 మండలాలు, 211 గ్రామాల్లో 753 కి.మీల మేరకు యాత్ర కొనసాగింది. యాత్ర చివరి రోజున బెజ్జంకి, తిమ్మాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడే సమాయానికి ప్రజాహిత యాత్రను ముగించారు సంజయ్. 2024 ఫిబ్రవరి 10వ తేదీన కొండగట్టు అంజన్నకు పూజలు చేసి మేడిపల్లి నుంచి ప్రజాహిత యాత్రను సంజయ్ ప్రారంభించారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన తర్వాత ప్రజలకు ఏం చేశారో వివరించేందుకే ఈ యాత్రను బండి సంజయ్ చేపట్టారు. కాగా ప్రస్తుతం కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సంజయ్ ఉన్నారు.

# కవిత భర్తకు ఈడీ ఉచ్చు



- కవిత భర్త, పీఆర్వో రాజేశ్, మరో ముగ్గురికి ఈడీ నోటీసులు
- సోమవారం తమ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న ఈడీ
- కవిత ఇంట్లో సోదాల సమయంలో వీరి ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్న ఈడీ
- శుక్రవారం మొత్తం పది ఫోన్లు సీజ్ చేసిన ఈడీ అధికారులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ అధికారులు దూకుడు పెంచారు. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరుపర్చారు. అయితే కవితను 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం 7 రోజుల రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే మరోవైపు ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్‌కు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. అనిల్‌తో పాటు కవిత పీఆర్వో రాజేశ్, ఆమెకు సంబంధించి ముగ్గురు అసిస్టెంట్లకు కూడా నోటీసులు ఇచ్చింది. అనిల్‌తో సహా మొత్తం ఐదుగురు సోమవారం విచారణకు రావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది. అయితే శుక్రవారం (మార్చి 15న) హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఈడీ అధికారులు సుమారు 5 గంటల పాటు సోదాలు నిర్వహించగా ఈ సోదాల్లో కవితకు సంబంధించిన ఫోన్లతో పాటు భర్త అనిల్, పీఆర్వో రాజేశ్, ముగ్గురు అసిస్టెంట్లకు ఫోన్లు కూడా సీజ్ చేశారు ఈడీ అధికారులు. కాగా వీళ్లు ఐదుగురు సోమవారం రోజున ఢిల్లీలోని ఈడీ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు అధికారులు. దీంతో ఈ కేసుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే కవితకు 7 రోజుల కస్టడీ విధించగా ఇప్పుడు ఆమె భర్తతో పాటు మిగతా వారిని కూడా విచారణకు రావాలని నోటీసులు జారీ చేయటం ప్రాధాన్యత సంతరించుకుంది. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కవిత కీలకంగా వ్యవహరించినట్టు ఈడీ అధికారులు ఆరోపిస్తున్నారు. ఆప్ పార్టీకి 100 కోట్ల రూపాయలు ఇవ్వడంలో కవిత కీలక సూత్ర దారి అని ఈడీ వాదిస్తోంది. అయితే కవితకి బినామీగా రామచంద్ర పిళ్లై ఉన్నారని ఆయన ద్వారానే మొత్తం వ్యవహారాన్ని కవిత నడిపించింనట్టు భావిస్తున్నారు. ఏపీ ఎంపీ మాగంటి ద్వారా 30 కోట్ల రూపాయలను ఢిల్లీకి కవిత చేర్చినట్టు తెలుస్తోంది.

ఇక అభిషేక్ బోయినపల్లి ఈ డబ్బులను ఢిల్లీకి తీసుకువచ్చి ఇచ్చినట్టు తెలుస్తోంది. 30 కోట్ల రూపాయల నగదుని అభిషేక్ బోయినపల్లి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తీసుకొచ్చినట్టు హవాలా ద్వారా చేరవేసినట్టు అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. సౌత్ లాబీని కీలకం చేసేందుకు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాతో కవిత పలుమార్లు మాట్లాడినట్టు పోలీసులు పలు వాట్సప్ చాట్లను కూడా గుర్తించినట్టు సమాచారం.



# ఎన్‌డిఏ నుంచి ఎవరు వెళ్లినా వద్దనలేదు తిరిగి వస్తామంటే కాదన లేదు



- టిడిపి కూడా వస్తామంటే కాదనలేదు
- పొత్తులపై స్పష్టం చేసిన అమిత్ షా

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** టీడీపీ, జనసేనలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరాయి. ఏపీలో త్వరలోనే జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ,- తెలుగు దేశం -జనసేన చేతులు కలిపి పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలు సంయుక్తంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ వైఎస్సార్ సీపీపై పోటీ చేయనున్నాయి. అయితే.. ఆరు సంవత్సరాలకు పైగానే ఎన్డీయే కూటమికి దూరంగా ఉండడం.. ఇప్పుడు ఎన్నికలకు ముందు బీజేపీతో టీడీపీ చేతులు కలిపి ఎన్డీయేలో చేరికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందేహాలకు ఇప్పటి వరకు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు మాత్రమే సమాధానం చెబుతూ వచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలనను పారదోలేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీతో చేతులు కలిపామని ఆయన వ్యాఖ్యానిస్తూ వస్తున్నారు. 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో నడవాలంటే కేంద్రం సహకారం అవసరమని.. అందుకే బీజేపీతో చేతులు కలిపామని చంద్రబాబు చెప్పారు. అంతేకాదు.. కేంద్రంతో తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అయితే..ఈ విషయంపై ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఎవరూ స్పందించలేదు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును మేం ఎన్డీయే కూటమి నుంచి వెళ్లిపోవాలని చెప్పలేదు. ఆయనంతట ఆయనే వెళ్లిపోయారు. తిరిగి మళ్లీ రమ్మని కూడా అనలేదు. ఆయనంతట ఆయనే తిరిగి వచ్చి చేతులు కలిపారు. ఎన్డీయే కూటమిలో ఉన్న ఎవరినైనా మేం కాదనలేదు. వచ్చి కలుస్తామంటే వద్దనలేదు అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తాజాగా శుక్రవారం రాత్రి ఓ ప్రధాన వార్తా సంస్థ ఢిల్లీలో నిర్వహించిన కాంక్లేవ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ-జనసేనలతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే జత కట్టడంపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. 2018లో చంద్రబాబు తనంతట తానే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వెళ్లిపోయారని.. అప్పుడు తాము అడ్డు చెప్పలేదని అన్నారు. అయితే.. తమను కాదనుకున్న తర్వాత.. చంద్రబాబు 2019లో జరిగిన ఏపీ ఎన్నికల్లో ఓడిపోయారని షా చెప్పారు. దీంతో ఆయన రియలైజ్ అయ్యారని చెప్పారు. గత అనుభవాల నేపథ్యంలోనే తిరిగి ఎన్డీయే కూటమిలో చేరేందుకు చంద్రబాబు ఆసక్తి చూపించారని అమిత్ షా(ంపతిబిరబరజీ) చెప్పారు. వస్తామన్న పార్టీకి తాము అడ్డు చెప్పబోమని, అందుకే చేతులు కలిపామని వ్యాఖ్యానించారు. ఇక, ఇదే సమయంలో రాజ్యసభలో వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం జగన్ మోహన్‌రెడ్డికి చెందిన ఎంపీలు బీజేపీకి మద్దతుగా అనేక సందర్భాల్లో ఎన్డీయేకి సహకరించారు కదా.. ఇప్పుడు ఆయనపైనే ఎందుకు తలపడుతున్నారన్న ప్రశ్నకు కూడా అమిత్ షా ఆసక్తికర సమాధానం చెప్పారు. పార్లమెంటులో ఓటింగుకు, రాజకీయ పార్టీల మధ్య పొత్తులకు సంబంధం ఉండదు. పార్టీల మద్దతు ద్వారా పార్లమెంటులో ప్రజలే ఓటేస్తారు. ఈ అంచనా మీదే ఎంపీలు ఓటేస్తారు. వైఎస్సార్ సీపీ మాకు అన్ని సందర్భాల్లోనూ అనుకూలంగా ఓటేయలేదు. మూడు సార్లు మా విధానాలను వ్యతిరేకించింది. ఓటింగుకు దూరంగా ఉంది. రాజకీయ పార్టీల మద్దతుతో పొత్తులు ఏర్పడవు. విధానాల పరంగానే ఏర్పడతాయని బీజేపీ నేత అమిత్ షా వ్యాఖ్యానించారు. 2018లో టీడీపీ.. ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలంటూ.. ధర్మ పోరాటాల పేరుతో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఢిల్లీ వేదికగా నిరసనలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య స్నేహ పూరిత వాతావరణం దెబ్బతింది. అప్పటి వరకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న టీడీపీ ఎంపీలు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరిలు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పోరు సాగించింది. ఆ ఎన్నికల్లో 3 పార్లమెంటుస్థానాలకు, 23 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. అయితే.. ఆరేళ్ల తర్వాత.. తిరిగి ఇరు పార్టీలకు మధ్య సంధి ఏర్పడింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ-జనసేనలు కలిసి ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాయి. ఇప్పటికే టీడీపీ 144 అసెంబ్లీ, 17 పార్లమెంటు సీట్లు తీసుకోగా, బీజేపీ 10 అసెంబ్లీ, 6 పార్లమెంటు స్థానాలు తీసుకుంది. ఇక, పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాలు దక్కాయి.

## మోదీ దిష్టిబొమ్మ కాల్చమన్నం

# నువ్వెందుకు కాల్చుకున్నావు..?

**- ప్రాణాల మీదికి తెచ్చుకున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అత్యుత్సాహం - ఆ అక్క కోసం ఈ అక్కల లొల్లి**

**- చేతులెత్తుకున్న మహిళ ఎంపీపీలు - ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా చేపట్టిన మహా ధర్నా**



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ కార్యకర్త అత్యుత్సాహం ప్రదర్శించాడు. దగ్ధమవుతున్న దిష్టిబొమ్మను కాళ్లతో తన్నే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదవశాత్తు అది ఆయన ప్యాంటు షేర్ట్ కు మంటలు అంటుకున్నాయి. దీంతో ఆయన కాళ్ళు బొబ్బలచ్చి గాయపడ్డాడు. వెంటనే అక్కడున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంటనే మంటలు ఆర్పి హుటాహుటిన ధర్నాకు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. వైద్యులు వెంటనే స్పందించి చికిత్స చేశారు. ఎవరైనా అత్యుత్సాహన్ని ప్రదర్శించి ఇలా ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అక్కడవున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు.



ఆ అక్క కోసం ఈ అక్కల లొల్లి

ఉనికిని చాటుకోవడానికి గొడవపడ్డా మహిళా ఎంపీపీలు ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఊరేగింపులో ప్లేకార్డుల ప్రదర్శన లో ఉనికిని చాటుకోవడానికి తంగళపల్లి ఎంపీపీ పడిగల మానస, ఎల్లారెడ్డిపేట ఎంపిపి పిల్లి రేణుక పై మాటామాటా పెరిగి దాడి చేయడానికి చేతులెత్తారు. అక్కడే ఉన్న బిఆర్ఎస్ పార్టీ మహిళా లీడర్లు ఇద్దరిని శాంతింప జేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588